Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 04.05.2012, శుక్రవారం
సంపుటి : 31 సంచిక : 48
పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
రవి చిన్నపిల్లల ఆసుపత్రి
RICH HOSPITALS
పొగతోట, నెల్లూరు, A.P. ఫోన్: 2328562, 2326228 (ఎమర్జెన్సీ)
➤ తెల్లరేషను కార్డు కలిగినవారికి 'ఆరోగ్యశ్రీ' పథకం క్రింద సూచించబడిన అన్ని రకముల చిన్నపిల్లల వ్యాధులకు పూర్తి ఉచితంగా కార్పొరేట్ వైద్య సౌకర్యం అందించబడుతున్న చిన్నపిల్లల ఆసుపత్రి.
పీడియాట్రిక్ సర్జికల్ యూనిట్(PSU)

క్లిష్టమైన ఆపరేషన్లు చేయుటానికి వసతులు కలిగిన ఆపరేషన్ థియేటర్ మరియు
Post Operative Critical Care Ward.
డా॥ టి. రవికుమార్, M.D. (Paed.), D.C.H.
డైరెక్టర్ & చీఫ్ కన్సల్టెంట్, రిచ్ హాస్పిటల్స్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వముచే రెఫరల్ హాస్పిటల్‌గా గుర్తింపు పొందిన వైద్య సంస్థ

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com




(వివరాలు 7వ పేజీలో)









రాష్ట్రంలో...

## నిబంధనలకు పాతర

# 'ఉప'జాతర

ఎన్నికలంటే ఒకప్పుడు జెండాలు, జిందాబాద్‌లు, కటౌట్‌లు, బ్యానర్లు, వాల్‌పోస్టర్‌లు... కాని ఇప్పుడు ఎన్నికలంటే ఓట్లు, వాటిని కొనడానికి పచ్చనోట్లు... అంతా కలిపితే కోట్లు! అనాడు ఎన్నికలంటే ఎంత మెజార్టీతో గెలుస్తామనేది లెక్కవేసుకునేవాళ్లు. కాని ఇప్పుడు ఎన్ని కోట్లు ఖర్చవుతాయని లెక్కలేసుకోవాల్సి వస్తుంది. ఎన్నికలంటే ఒకనాడు జనజాతర. కాని నేడు ధనజాతరగా మారింది.

ఎన్నికలంటే జనంకు ఒక పండుగగా మారాయి. ఎన్నికలంటే మద్యం, ధనం. గతంలో ఏ పార్టీ అయినా సీటు ఇవ్వాలంటే నాయకుల గుణగుణాలను పరిశీలించేవాళ్లు. ఆరోజుల్లో ఎన్నికలలో డబ్బుకు ప్రాధాన్యత తక్కువ. నాయకుల వ్యక్తిత్వానికి విలువ ఎక్కువ. కాని, ఈరోజు పరిస్థితులు మారిపోయాయి. ఎన్నికలలో పోటీ చేయాలంటే ఎన్ని కోట్లు ఖర్చుపెట్టగలవనేది ప్రధాన అర్హతగా మారింది. నాయకుడి గుణగుణాలతో అవసరం లేదు. వారి ట్రాక్‌రికార్డ్‌తో పనిలేదు. అతనిలోని సేవాగుణం అక్కరలేదు. ఓట్లు కొనుగోలు చేయడానికి కోట్లు ఖర్చుపెట్టగల శక్తివుంటే చాలు. అందుకే ఎన్నికలొచ్చాయంటే రాజకీయ పార్టీలన్నీ కోట్లు పోగేసిన కోటీశ్వరుల వెంట పరుగులు తీస్తున్నాయి.

భవిష్యత్‌లో రాజకీయాలు ఎంత ఖరీదు కాబోతున్నాయనడానికి మొన్న నెల్లూరుజిల్లాలో జరిగిన కోవూరు అసెంబ్లీ ఉపఎన్నికలే పెద్ద ఉదాహరణ. ఇక్కడ మూడు ప్రధానపార్టీలకు కలిపి అయిన ఖర్చు అనధికారికంగా 50కోట్ల రూపాయల వరకు వుందని అంచనా! కోట్లు అంటే లెక్కలేకుండా ఖర్చుపెట్టారు. 2009లో వందరూపాయల ఖరీదు చేసిన ఓటు విలువను అమాంతం వెయ్యిరూపాయలకు పెంచేసారు. ఇప్పుడు 4ఓట్లున్న ఇంటిలో ఎన్నికలొచ్చాయంటే పండుగ వాతావరణమే కనిపిస్తుంది. ఒక్కో ఓటుకు వెయ్యిరూపాయల లెక్కన నాలుగు ఓట్లకు మూడుపార్టీలు కలిపి 12వేలరూపాయల వరకు ఇస్తాయన్నమాట. గతంలో కొన్ని వర్గాలవాళ్లు మాత్రమే ఓట్లను అమ్ముకునేవాళ్లు. ఇప్పుడు ఓటు ఖరీదు పెరగడంతో అన్ని వర్గాలలోనూ చాలామంది ఓట్లను హోల్‌సేల్‌గా అమ్మేసుకుంటున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఉపఎన్నికల జాతర మొదలైంది. కోస్తా, రాయలసీమలలో అన్ని జిల్లాలోనూ ఎన్నికల కోడ్ అమలులోవుంటుంది. తెలంగాణలో ఒక్క వరంగల్ జిల్లా పరకాలలో మాత్రమే ఉపఎన్నిక వుంది. రాష్ట్ర వ్యాప్తంగా 18అసెంబ్లీలకు, నెల్లూరు లోక్‌సభ

(మిగతా 8వ పేజీలో)

నెల్లూరులో...

## తారల సందడి

'కళాబంధు'చే...
కళాపరిషత్ ఆవిష్కరణ...!

(వివరాలు 2వ పేజీలో)

రాష్ట్రంలో కాంగ్రెస్...

## సీన్‌రివర్స్

నాడు బేరం...
నేడు భారం...!

(వివరాలు 12వ పేజీలో)

ప్రపంచ...

## మహామేడే

కార్మికమానవునికి...
కడుపునిండేదెప్పుడో...!

(వివరాలు 10వ పేజీలో)

## గాడిలో పెట్టేందుకే...
## నరసింహన్!



అనుకున్నదే జరిగింది. ఏప్రియల్ 30వ తేదీ వెంకన్న సన్నిధికి ఈఎస్ఎల్ నరసింహన్ దంపతులు చేరుకున్నారు. వేల వేల నమస్కారాలతో ముడుపులు చెల్లించుకున్నారు. పూజలు చేశారు. కారణం మన మనుకున్నదే. రాష్ట్రగవర్నర్‌గా ఆయనను మరో టర్మ్ పొడిగిస్తూ కేంద్రం నుంచి ఉత్తర్వులు అందాయి. శ్రీమతి సోనియా గాంధీ తనకు నమ్మకస్తుడ్ని రాష్ట్రంలో వదలుకోలేదు, వదలుకోదని కూడా ముందే తెలుసు. గురువారం ఆయన మరో సారి రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేశారు.

(మిగతా 10వ పేజీలో)

● ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రప్రథమం

## హ్యాపీ డెంటల్ హాస్పిటల్‌లో
## 'వేవ్ ఒన్ టెక్నాలజీ'తో రూట్ కెనాల్ చికిత్స

పన్ను పీకకుండా కాపాడే చికిత్స రూట్‌కెనాల్ చికిత్స. గంటల తరబడి, రోజుల తరబడి చేసే రూట్ కెనాల్ చికిత్సను 10–15 నిమిషాలలో చేయగల వేవ్ ఒన్ టెక్నాలజీని మొట్టమొదటసారిగా నెల్లూరుకు పరిచయం చేసింది హ్యాపీ డెంటల్ హాస్పిటల్.

ఎక్కువగా చెడిపోయిన దంతాలను సాధారణ స్థితికి తీసుకువచ్చే అద్భుతమైన దంత వైద్య ప్రక్రియ రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్. ఈ చికిత్సా విధానంలో మొదట స్కానింగ్ ద్వారా పిప్పి ఎంత వరకు పరిమితమైందో జబ్బు తీవ్రతను పరిశీలిస్తారు. తర్వాత ఆ పంటి వరకు మాత్రమే మత్తు మందు ఇచ్చి నొప్పి తీవ్రతను తగ్గిస్తారు.

పంటిని వేవ్ ఒన్ ఫైల్స్ అనే ఆధునిక సాధనాలతో పంటి వేరు చివరి భాగం వరకు ఇన్‌ఫెక్షన్ తీసేసి స్టెరిలైజ్ చేస్తారు.

కెనాల్స్‌ను సిమెంట్‌తో నింపి దానికి క్యాప్ వేస్తారు. దీని వల్ల పన్ను చిరకాలం వుంటుంది.

గతంలో సూదులవంటి సాధనాలతో 4 నుండి 5 రోజులపాటు, ఒక్కొక్కసారికి గంటల సేపు ఇన్‌ఫెక్షన్ శుభ్రం చేసేవారు. హ్యాపీ డెంటల్ హాస్పిటల్‌లోని వేవ్ ఒన్ టెక్నాలజీ ద్వారా ఈ ప్రక్రియను కేవలం 10–15 నిమిషాలలో సులభంగా పూర్తి చేయడం సాధ్యం.


- అందరికీ అందుబాటులో ఆధునిక దంత వైద్యం
- వేవ్ ఒన్‌తో రూట్‌కెనాల్ చికిత్స ఇక సులభం.
- లేజర్ సహకారంతో అధిక సక్సెస్ రేట్







వేవ్ ఒన్ టెక్నాలజి మిషన్



ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి
ఫిక్స్‌డ్ పళ్ళ స్పెషలిస్ట్

మరిన్ని వివరాలకు...
హ్యాపీ డెంటల్ హాస్పిటల్, డాక్టర్ రామచంద్రారెడ్డి హాస్పిటల్ ఎదురుగా, బృందావనం, నెల్లూరు. ఫోన్ : 2349555, 92464 25550.

PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు

## నివాసితులకే ప్రత్యామ్నాయ స్థలాలు

**- ఆర్‌డిఓ మాధవీలత**



నెల్లూరు ముత్తుకూరురోడ్డు వెడల్పు సందర్భంగా ఉత్తరపు వైపునగల పిడబ్ల్యుడి స్థలంలో నివాసాలున్న వారికే ప్రత్యామ్నాయ స్థలాలివ్వటం జరుగుతుందని నెల్లూరు ఆర్‌డిఓ శ్రీమతి మాధవీలత స్పష్టంచేశారు. కొంతమంది గ్రీవెన్స్‌సెల్‌లో తాము పిడబ్ల్యుడి స్థలంలో ఉండేవారమని, మాకు స్థలాలు కేటాయించాలని అందిన విజ్ఞప్తులపై ఆమె స్పందించారు. ముందుగానే ఆ స్థలంలో ఎవరెవరు నివాసమున్నారో? జాబితాను సిద్ధంచేయటం జరిగిందన్నారు. ఆ జాబితాలో లేనివారికి ఎటువంటి పరిస్థితులలోనూ స్థలాలు ఇవ్వటం జరగదని ఖరాకండిగా చెప్పారు. ఆ స్థలంలో మూడు మతాలకు చెందిన ప్రార్థనాలయాలున్నాయని, వాటికి కూడా ప్రత్యామ్నాయస్థలాలను ఏర్పాటుచేసి అనంతరం తొలగించటం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ప్రస్తుతం ఏమీ చేయటం కుదరదని, కోడ్ అయిపోయిన తర్వాత వెంటనే పనులు చేపట్టామని ఆమె వివరించారు.

## కన్యకాపరమేశ్వరికి పుష్పాభిషేకం

ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవత కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకల్లో భాగంగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఏప్రెల్ 29న పుష్పాభిషేకం జరిగింది. శ్రీ లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి వాసవి కిరాణావ్యాపారుల సంఘం అధ్యక్షులు మంచికంటి శ్రీనివాసులు, కార్యదర్శి శేగు చెంచయ్య కోశాధికారి సొల్లేటి శ్రీనివాసులు కమిటీసభ్యులు వాయుగుండ్ల సాయిసువర్ణ, ఆర్యవైశ్య నాయకులు శేగు షణ్ముగరావు, కోట గురుబ్రహ్మాం, అమరా మోహన్‌రావులు పుష్పాలను సమర్పించారు. వివిధరకాలైన పుష్పాలతో వేదపండితులు ఆలయ కమిటీ ఛైర్మెన్ మునగా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో అమ్మవారికి పుష్పాభిషేకం చేశారు.

## విశ్రాంత పోలీసు సిబ్బందికి సన్మానం

నెల్లూరు పోలీసుపెరేడ్ గ్రౌండ్ ఆవరణంలోని ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏప్రెల్ 30న ఉద్యోగ విరమణ చేస్తున్న ఐదుమంది పోలీసు సిబ్బందని జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్ సముచితరీతిలో సన్మానించారు. కావలి టూటౌన్ ఎస్సై రమణయ్య, 4వ నగర మహిళా ఏఎస్సై దేవకి, బాలాయపల్లి హెడ్‌కానిస్టేబుల్ సుబ్బరామరాజు, 5వ నగర హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, బాలాజీనగర్ పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జోసఫ్‌లను జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు మాధవరెడ్డి, మాణిక్యరావు, అదనపు ఎస్పీ చంద్రశేఖర్, ఓయస్డీ డి.ఎన్.కిషోర్‌సమక్షంలో సన్మానించారు.

## నెల్లూరుకు కొత్త తహశీల్దార్

నెల్లూరు మండలం తహశీల్దార్‌గా జి.అంకారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా కర్లపాలెం తహశీల్దార్‌గా పనిచేస్తూ ఆయన బదిలీమీద ఇక్కడకు వచ్చారు. నెల్లూరు తహశీల్దార్‌గా వున్న ఇస్కా భక్తవత్సలరెడ్డిని గుంటూరు జిల్లాకు బదిలీ చేయడం జరిగింది.

## వాడవాడలా ఘనంగా 'మేడే'



ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ కార్మిక ప్రపంచ ఐక్యతకు నిదర్శనంగా నిలిచే మేడే వేడుకలు మంగళవారం నెల్లూరు నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎర్రజెండాల రెపరెపలు ఎర్రజెండాల తోరణాలతో నగరం అరుణశోభను సంతరించుకుంది. విప్లవ నినాదాలు, విప్లవ గీతాలతో ప్రతిప్రాంతం మార్మోగింది. ప్రతిసెంటర్‌లోనూ ఎర్రజెండాను ఎగురవేసి కార్మిక సోదరులు ఆనందోత్సాహాలతో మేడే వేడుకలను జరుపుకున్నారు. కార్మికులు భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించారు.

శెట్టిగుంటరోడ్డు, ఆత్మకూరుబస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట, బోడిగాడితోట, ఏ.సి. మార్కెట్, కోటమిట్ట, పెద్దబజార్, చిన్నబజార్, బాలాజీనగర్, నవాబుపేట, మైపాడుగేటు, బార్కాసు, గాంధీనగర్, నిప్పోసెంటర్, వేదాయపాలెం, కొండాయపాలెంగేటు, బి.వి.నగర్ తదితర ప్రాంతాలలో వామపక్షాలనేతలు, వివిధ కార్మిక సంఘాల నేతలు, కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేసి మేడే వేడుకలలో పాల్గొన్నారు.

## కొత్త ఆర్.ఐ.ఓ పరంధామయ్య

నెల్లూరులో ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారిగా (ఆర్.ఐ.ఓ) పనిచేస్తుండిన జి.వరప్రసాద్ ఉద్యోగ విరమణతో ఆ స్థానంలో మై.పరంధామయ్య నియమితులయ్యారు. ఆయన ప్రకాశంజిల్లా కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు నెల్లూరుజిల్లాలో ఇనమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, ఇన్‌చార్జ్ జిల్లా వృత్తి విద్యాశాఖాధికారిగా పనిచేశారు.

## సత్యశ్రీ సాహితీ పురస్కారాలు

నెల్లూరు టౌనుహాలులో ఏప్రిల్ 29న సత్యశ్రీ సాహితీ పురస్కార్-2012 కార్యక్రమం జరిగింది. కీర్తిశేషులు మాటేటి శ్రీనివాసన్, సత్యభామాదేవిల స్మారకార్థం సాంస్కృతిక రంగాలలో విశేషకృషి చేసిన వ్యక్తులకు ఈ పురస్కారాలు అందించారు. అవధానంలో మేటీ అయిన కోట రాజశేఖర్, కథా రచయిత్రి వి.ప్రతిమ, కవయిత్రి కమలపాటి వెంకటశాంతలక్ష్మి, సురభి గాయత్రి, డా॥ కరిమద్దెల నరసింహారెడ్డి సత్యశ్రీ సాహితీ పురస్కారాలు సగౌరవంగా స్వీకరించారు.

ఈ సందర్భంలో బీజేపీ నాయకులు సన్నపురెడ్డి కృష్ణారెడ్డికి మాటేటి బ్రదర్స్ ఆత్మీయ సత్కారం జరిపారు. కార్యక్రమంలో మాటేటి రత్నప్రసాద్, జయప్రకాష్, బాలభవన్ డైరెక్టర్ జి.సుభద్రా దేవి, అల్లాడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తాం

నెల్లూరురూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి అధికారులను అదుపులో పెట్టుకుని చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విలేకర్ల సమావేశంలో వైయస్సార్‌సీ రూరల్ నేత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయనున్నామన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల నూతనకార్యవర్గం

నెల్లూరు ఆర్టీసీ దగ్గర గల రోటరీ ఆడిటోరియంలో ఏప్రెల్ 29న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నారపుశెట్టి నారాయణ అధ్యక్షుడిగా, ఐ.లక్ష్మీనారాయణ ప్రధానకార్యదర్శిగా వై.దుర్గాప్రసాద్‌రావు కోశాధికారిగా, కె.రామకృష్ణారెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, ఎం.జయరామరాజు, వి.శ్రీనివాసులు, కె.నాగభూషణం, వి.రామమోహన్, రామయ్య ఉపాధ్యక్షులుగా, పి.రంగనాయకి, పి.వీరాస్వామి, ఎం.జీ.ముస్తాఖ్ అహ్మద్, కె.రూబెన్ సహాయకార్యదర్శులుగా, ఎస్.ఎం.బాషా, సి.హెచ్. నారాయణ కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంపికయ్యారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎల్.ఎన్.రత్నం, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆల్ఫ్రెడ్ ఎన్నికల పరిశీలకులుగా, డి.మల్లయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.



# నెల్లూరు కళాప్రపంచానికి కానుక...


# సుబ్బరామిరెడ్డి లలిత కళాపరిషత్ వేదిక!



**• ఈ నెల 6వ తేదీన నెల్లూరులో గొప్ప ఆవిష్కరణ**

**ఆయన కళాకారుడు కాదు... కాని కళలను ప్రోత్సహిస్తాడు. కళాకారులను ఆదరిస్తాడు... కళారంగాన్ని అభిమానిస్తాడు. కళాప్రదర్శనలకు వేదికనందిస్తాడు. ఆయన నటుడు కాదు... కాని నటులతో స్నేహానికి ప్రాణమిస్తారు. నటులకు ప్రోత్సాహాన్నందిస్తాడు. పురస్కారాలందజేస్తాడు. ఇలా అనుక్షణం కళామతల్లి సేవలో తరిస్తున్న వ్యక్తి డా॥ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి. ఆడిన మాటను ఆచరణలో చూపడం ఆయన నైజం.**

రాష్ట్ర వ్యాప్తంగా కళలను ఆదరించి, కళాకారులను ప్రోత్సహించి తెలుగు సంస్కృతిని నలుదిశలా చాటాలనే లక్ష్యంతో ఆయన కొంతకాలం క్రితం హైద్రాబాద్ కేంద్రంగా టీ.సుబ్బరామిరెడ్డి లలితకళాపరిషత్‌ను ప్రారంభించారు. అనాడే రాష్ట్రంలోని ప్రతిజిల్లాలోను ఈ పరిషత్‌లను స్థాపిస్తానని చెప్పడం జరిగింది. ఈమేరకు విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, నరసారావుపేట నగరాలలో ఇప్పటికే టీ.సుబ్బరామిరెడ్డి లలితకళా పరిషత్‌లను ఆవిష్కరించడం జరిగింది. తన జన్మభూమి అయిన నెల్లూరులోనూ ఈ పరిషత్‌ను నెలకొల్పి సింహపురి కళామతల్లికి తన సేవలందిస్తానని ఆయన 2011 అక్టోబర్12 నాడు సత్యం2 (రాఘవ సినీకాంప్లెక్స్) ప్రారంభోత్సవసభలో చెప్పడం







జరిగింది. ఈమేరకు ఆయన తన హామీని ఆచరణలో పెట్టడానికి నడుంకట్టారు.

ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4గంటలకు నెల్లూరులోని కస్తూరిదేవి విద్యాలయ ప్రాంగణంలో టీ.సుబ్బరామిరెడ్డి లలితకళా పరిషత్ నెల్లూరుశాఖ ఆవిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. టీ.సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ వేడుకలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు నెల్లూరుశాఖను ప్రారంభిస్తారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి ఎం.మహీధర్[illegible] రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, రాష్ట్ర సాంస్కృతిక మండలి ఛైర్మెన్ ఆర్.వి.రమణమూర్తి, పార్లమెంటుసభ్యులు చింతా మోహన్, మందా జగన్నాథం, జి.వి.హర్షకుమార్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు వాకాటి నారాయణరెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, మాజీఎమ్మెల్యేలు నేదురుమల్లి రాజ్యలక్ష్మి, మాగుంట పార్వతమ్మ, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, చెన్నారెడ్డి పెంచలరెడ్డి, మాజీమేయర్ భానుశ్రీ, కాంగ్రెస్ నాయకులు పనబాక కృష్ణయ్య, పి.చెంచలబాబుయాదవ్, చాట్ల నరసింహరావు, డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ ముఖ్యఅతిథులుగా, విశిష్టఅతిథులుగా పాల్గొంటారు.

సినీరంగం నుండి జయసుధ, రాజశేఖర్, జీవిత, వాణిశ్రీ, మీనా, మురళీమోహన్, పరుచూరి వెంకటేశ్వరరావు, పరుచూరి గోపాలకృష్ణ, బ్రహ్మానందం, కోడి రామకృష్ణ, శ్రద్ధాదాస్, దీక్షాసేథ్, పూనంకౌర్, అర్చనలు విచ్చేసి కార్యక్రమంలో ప్రధానఆకర్షణ కానున్నారు. దాదాఫాల్కే అవార్డు గ్రహీత డి.రామానాయుడు అతిథులకు స్వాగతం పలుకుతారు. టీ.సుబ్బరామిరెడ్డి లలితకళాపరిషత్ నెల్లూరు శాఖ అధ్యక్షులు జె.వి.రెడ్డి ఈ కార్యక్రమాన్నంతా పర్యవేక్షిస్తారు. గతంలో టీఎస్‌ఆర్ లలిత కళాపరిషత్ ద్వారా అక్కినేని నాగేశ్వరరావు, నాగయ్య, చిరంజీవి, బ్రహ్మానందం, దేవానంద్, ధర్మేంద్ర, హేమమాలిని వంటి సినీరంగానికి చెందిన హేమాహేమీలను వివిధ పురస్కారాలతో సత్కరించగా, 6వ తేదీ నెల్లూరులో జరిగే కార్యక్రమంలో నటప్రపూర్ణ మోహన్‌బాబును 'నటవాచస్పతి' బిరుదుతో సత్కరించనున్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ సంగీతదర్శకులు చక్రి సారథ్యంలో గాయనీగాయకులు కౌశల్య, మాళవిక, సింహా, శ్రీకృష్ణలు తమ పాటలతో వీనులవిందు చేయనున్నారు. కళలకు, ప్రపంచమే గర్వించదగ్గ కళాకారులకు పుట్టినిల్లైన నెల్లూరు కళారంగానికి టీఎస్సార్ లలితకళాపరిషత్ ఒక మంచి వేదికే అనుకోవాలి. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజలందరూ ఆహ్వానితులే.

PDF Compressor Free Version



## చప్పట్లు - చివాట్లు

-శివ

# ఆ పరుగులేవి... ఆ వెలుగులేవి?

ముఖ్యమంత్రి పదవి అనుకున్నప్పుడల్లా వచ్చేది కాదు. కోరుకోగానే వచ్చి వరించేదీ కాదు. ముఖ్యమంత్రి... అనేది హోదా కాదు... 8 కోట్ల మంది ప్రజలకు సేవచేయడానికి దేవుడిచ్చిన మార్గం... అదృష్టం. ఆ పదవిలో ఎంతకాలం వున్నామా? అన్నది ముఖ్యం కాదు. ఎంత బాగా పనిచేసి ఎంతమంది గుండెల్లో నిలిచామన్నదే ముఖ్యం. పదవి శాశ్వతం కాదు. కాని ఆ పదవిలో వున్నప్పుడు మనం చేసిన మంచిపనులే మన కీర్తిని భావితరాలకు చాటుతాయి.

ముఖ్యమంత్రులుగా పనిచేసినవారిలో దివంగత వై.యస్.రాజశేఖరరెడ్డి, నందమూరి తారకరామారావు, కాసు బ్రహ్మానందరెడ్డి, మర్రి చెన్నారెడ్డి వంటి వారిని ప్రజలు ఇంకా గుర్తుపెట్టుకున్నారంటే, దానికి కారణం వారి పరిపాలనా దక్షతే! డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసింది ఐదేళ్లే! కాని ఆ అయిదేళ్లలోనే అభివృద్ధి పరుగులు ఏ విధంగా వుంటాయన్నది రాష్ట్ర ప్రజలు చవిచూసారు. ముఖ్యమంత్రి అంటే ఇలా వుండాలి... ముఖ్యమంత్రి పనితీరు ఇలా వుండాలనడానికి వై.యస్. పరిపాలన ఉదాహరణగా నిలిచింది.

ఆయనతో పాటే రాష్ట్ర అభివృద్ధి కూడా వెళ్లిపోయింది. ఆ వెలుగు లేవు... ఆ పరుగులూ లేవు... అభివృద్ధిలో ఎంతో వేగంగా పరుగులు తీస్తున్న రాష్ట్రం ఒక్కసారిగా వెనక్కి మళ్లింది. వై.యస్. తర్వాత ముఖ్యమంత్రిగా వచ్చిన అనుభవశాలి రోశయ్య పరిపాలన చప్పుగానే సాగింది. ఆయనను సాగనంపి యువకుడు, ఉత్సాహవంతుడని కిరణ్‌కుమార్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే ఈయన జనం సేవకంటే జనపథ్-10సేవకే ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నాడు. కిరణ్‌కు నిజాయితీపరుడని పేరుంది. నిజాయితీని మెచ్చాల్సిందే! ఆయన ఏదన్నా ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగిగా వుంటూ విధులు నిర్వహిస్తుంటే సరే... ఆయన వుండేది సీఎం పదవిలో! రాష్ట్రంలో ఏ ఒక్క పనీ చేయకుండా, ఏ ఫైల్‌ను క్లియర్ చేయకుండా మడికట్టుకు కూచుంటే ఏం లాభం. నెలకు రెండుసార్లు సీజన్‌బాయ్‌లాగా ఢిల్లీకి పోతూ వస్తున్నాడు. ఇన్ని ఢిల్లీ ట్రిప్పుల్లో ఒక ట్రిప్పులోనన్నా మా రాష్ట్రంలో ఈ ఈ పనులకు ఇంతింత నిధులు కావాలని అక్కడి ఢిల్లీ పెద్దలను అడిగిన పాపానపోలేదు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఆగిపోయాయి. పథకాలు పడకేసాయి. పారిశ్రామిక పరుగులూ నిలిచిపోయాయి. అభివృద్ధి వెలుగులు ఆరిపోయాయి. కిరణ్‌కుమార్‌రెడ్డి నిద్దురలేచిందిమొదలు నిద్దురపోయే వరకు కుర్చీని కాపాడుకోవడానికే సరిపోతుంది. ఆఖరకు కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి గులాం నబీ ఆజాద్ మీ రాష్ట్రానికి నర్సింగ్ కాలేజీలిస్తాం... నిధులు మంజూరు చేస్తాం... ప్రతిపాదనలు పంపించమంటూ వ్రాసిన లేఖ చెత్తబుట్టలోకి వెళ్లి మీడియా చేతిలో పడిందేగాని ఆయన మనసులో పడలేదు.

పదవిని చేపట్టగానే సార్ధకత కాదు. ఆ పదవికి వున్న పవర్‌ను చూడాలి. నరేంద్రమోడీ, నితీష్‌కుమార్ లాంటి వాళ్లు కూడా కిరణ్‌లాగా ముఖ్యమంత్రులైన వాళ్లే. సీఎంలు కాకముందు వారికి అపార ప్రజాబలం లేదు. ముఖ్యమంత్రులుగా తమ పనితీరుతో వాళ్లు ప్రజాదరణ పొందారు. తమ రాష్ట్రాలను అభివృద్ధిపథంలో అగ్రభాగాన నిలపాలని వారు తపించిపోతున్నారు. వారిలో పదోవంతు తపన కూడా మన కిరణ్‌లో లేకపోవడం ఈ రాష్ట్ర దౌర్భాగ్యం.

# కదిలారు కార్మికజనం... 'మేడే' వాశ్శికి పర్వదినం.....!



'మేడే' సందర్భంగా సోమవారం నెల్లూరులో డప్పులతో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

బిల్‌గేట్స్ ప్రపంచ కుబేరుల్లో ఒకడు... అయన ఆ స్థాయికి పోవడానికి అతని మేధాశక్తి కారణం కావచ్చు. కాని ఆ మేధాశక్తిని ఆచరణలో పెట్టడానికి ఎంతోమంది అనుభవజ్ఞులు కావాలి. ఎంతోమంది సిబ్బంది పనిచేయాలి. వారంతా కార్మికులే! ఈ ప్రపంచంలో మొదటినుండి తెలివి ఒకరిది.. శ్రమ ఒకరిది. ఈ రెండింటి మధ్య నిత్యం ఘర్షణ జరుగుతూనే వుంది. మేం పెట్టుబడులు పెట్టబట్టే కార్మికులు బ్రతుకుతున్నారనేది పెట్టుబడిదారుల వాదన. మేం చెమటోడ్చబట్టే మా స్వేదంతో పెట్టుబడిదారులు సౌధాలు నిర్మించుకుంటున్నారనేది కార్మికవర్గాల అభిప్రాయం. కాని ఒక్కటీ నిజం... ఈ ప్రపంచంలో రైలు కదలాలన్నా, ఫ్యాక్టరీ నడవాలన్నా, వ్యాపార లావాదేవీలు కొనసాగాలన్నా కార్మికుడే అందుకు ఆధారం.

# నెల్లూరు పోరులో 'చంద్ర'నిప్పులు



ప్రతిఎన్నికలలోనూ ఏదో ఒక పార్టీకి సబ్‌పార్టీగా మారి పొత్తులతో ముందుకెళ్లే సీపీఎం, ఈ ఉప ఎన్నికలలో మాత్రం సొంతంగా పోటీచేస్తుంది. మొన్న జరిగిన కోవూరు ఉపఎన్నికల్లో తెలుగుదేశంతో వున్న పొత్తును కాలదన్ని ఒంటరిగా పోటీచేయడం, 3వేల చిల్లరఓట్లు తెచ్చుకోవడం తెలిసిందే!

ఇప్పుడు నెల్లూరు పార్లమెంటు బరిలోనూ పోటీకి దిగాలని సీపీఎం నిర్ణయించింది. ఈమేరకు పార్టీ జిల్లా కార్యదర్శిగా వున్న చంద్ర రాజగోపాల్‌ను అభ్యర్థిగా నిర్ణయించారు. చంద్ర రాజగోపాల్‌ది మర్రిపాడు మండలంలోని పల్లవోలు. 1973 నుండి కమ్యూనిష్టు భావాలకు ఆకర్షితుడై, దానికి సంబంధించిన అనుబంధ సంఘాలలో పనిచేస్తూ ఎదిగారు. జిల్లాలో జరిగిన పలు ఉద్యమాలలో ఆయన కీలకపాత్ర పోషించారు.

సీపీఎం నెల్లూరు పార్లమెంట్‌కు 1999లో సొంతంగా పోటీచేసింది. అయితే ఆ ఎన్నికలలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. సీపీఎంకు మంచి పట్టున్న కోవూరు నియోజకవర్గంలోనే మొన్నటి ఉపఎన్నికలలో పెద్దగా ఓట్లు రాలలేదు. పార్లమెంటు పరిధిలో నెల్లూరు నగరం, రూరల్ పరిధిలో సీపీఎంకు కొంత బలముంది. నెల్లూరు లోక్‌సభలో సీపీఎం గెలిచేది లేదు. కాని గౌరవప్రదమైన ఓట్లనన్నా సాధిస్తారా లేదా? చూడాలి.

# ఆదాలకు 'బంధు'నాలు



రాజకీయాలంటేనే ఓ కురుక్షేత్రం. సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డిదైతే ఆ కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడి పాత్ర. ఆయన కాంగ్రెస్‌పార్టీయే అయినప్పటికి నెల్లూరు లోక్‌సభ బరిలో వున్న ముగ్గురు ప్రధానపార్టీల అభ్యర్థులతో ఆయనకు బంధుత్వాలు, స్నేహాలు వున్నాయి.

కాంగ్రెస్ అభ్యర్థి టిక్కవరపు సుబ్బరామిరెడ్డి ఆయనకు దగ్గరి బంధువు. ఆ బంధుత్వం తరతరాల నుండి వస్తుంది. అదీగాక ఒకే పార్టీ. సుబ్బరామిరెడ్డికి మద్దతునివ్వడంలో ఆదాలకు ఎలాంటి సమస్య వుండదు. కాని ఇదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి కూడా బంధువే. ఇది తరతరాల బంధుత్వం కాకపోయినా, ఒకరింటి బిడ్డను ఒకరు చేసుకోవడం వల్ల రెండు కుటుంబాల వాళ్లు వియ్యంకులయ్యారు. పార్టీ పరంగా తీసుకుంటే ఇప్పుడు వియ్యంకుడికి వ్యతిరేకంగా పనిచేయక తప్పదు.

తెలుగుదేశంపార్టీ అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డితో దగ్గర బంధుత్వం లేకపోయినా అంతకుమించిన స్నేహం వుంది. ఆదాల తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా వున్నప్పుడు సోమిరెడ్డికి వ్యతిరేకంగా వంటేరు ఆదాలతో కలిసి నడిచాడు. పార్టీలు మారినా ఇద్దరి మధ్య ఆ స్నేహం అలాగే వుంది. మొన్న కోవూరు ఉపఎన్నికలలో కూడా ఆదాలకు ఇదే పరిస్థితి వచ్చింది. ఆయన కాంగ్రెస్ అభ్యర్థికి పనిచేయాల్సి వచ్చింది. నియోజకవర్గంలోని ఆయన బంధుగణమంతా వైయస్సార్ కాంగ్రెస్‌కు పనిచేసింది. మరి రేపు కూడా ఆదాల పార్టీ కోసమే పని చేయక తప్పదు కదా!

# సోమిరెడ్డికి టాటా...!



వైయస్సార్ కాంగ్రెస్ దెబ్బకు కాంగ్రెస్‌కు భారీగా షాకులు తగులుతున్నాయి. తెలుగుదేశం మీద కూడా ఆ ప్రభావం మొదలైనట్లుగా కనిపిస్తుంది. తెలుగుదేశంపార్టీ జిల్లా కన్వీనర్ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ముఖ్యఅనుచరుడైన కోడూరు కమలాకర్‌రెడ్డి, తాతా నాగేశ్వరరావులు వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరడానికి సమాయత్తమవుతున్నట్లు సమాచారం. కోడూరు కమలాకర్‌రెడ్డి ఇప్పటికే తెలుగుదేశం సభ్యత్వానికి, తన పదవికి రాజీనామా చేసారు. తాతా నాగేశ్వరరావు కూడా తెలుగుదేశాన్ని వీడే ఆలోచనలో వుండగా స్వయంగా చంద్రబాబే ఆయనకు ఫోన్‌చేసి బుజ్జగిస్తున్నట్లుగా తెలుస్తుంది.


డా॥ కిషోర్స్ రత్నం నిర్వహణలోని

FUTURE VISION SCHOOL

విద్యార్థులను ఉత్తేజితులను చేస్తూ... వారి మేధస్సును మెరుగుపరిచేందుకు ప్రారంభం నుండే అందిస్తున్న విద్యా వరాలు...



K.V.RATNAM garu Educationalist

9వ తరగతిలో చేరబోవు విద్యార్థులకు

స్కాలర్‌షిప్ ప్రోత్సాహకాలు

- Single Section
- 35 Students in the Class

Syllabus
- 9th - Techno
- 10th - Techno & SSC

2011-12 సం॥ 8వ తరగతిలో అర్ధ సంవత్సర లేదా సంవత్సరాంతపు పరీక్షలలో 90%కు పైగా మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు మా స్కూల్ నందు (2 సం॥లు) 9 మరియు 10 తరగతులకు ఉచితవిద్య అందించబడును. మొత్తం 25 ఉచిత సీట్లు ఇవ్వబడును.

Target NTSE Batch

Admissions are in progress

Academic Features
- Improvised Teaching techniques to give International Education.
- World class Examinations.
- Mental Ability - Reasoning & Analytical.
- ISEET and NEET targeting Foundation Course.
- Communication Skills for International Exposure.

Dr.Kishore's Ratnam
Future Vision School
Play Class - X Class
The Green Leaf School

Near Water Tank, Magunta Lay-out,NELLORE. Call : 9246433550, 9963014407, 9246433681

PDF Compressor Free Version




## వర్గీకరణ జరపాలి

మన రాష్ట్రంలో ఒక వర్గం వారికి తీరని అన్యాయం జరుగుతుంది. ఎస్సీ రిజర్వేషన్‌లను ఒక వర్గంవారే అనుభవిస్తున్నారు. మాదిగలు తరతరాలుగా వెనుకబడిపోతున్నారు. ఎస్సీ వర్గీకరణ ఎంతో అవసరమని తెలిసినా కూడా ఓటు బ్యాంకుల కోసం రాజకీయ నాయకులు స్పందించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో డబుల్ గేమ్ ఆడుతుంది.

మేదర కృష్ణ, గూడూరు.

## ఇలాంటి పండుగలు వద్దే కాదు

విద్యాలయాలు పవిత్రస్థలాలు. వాటిని పవిత్రంగా చూసుకోవడం ఎవ్వరైనా బాధ్యత. విశ్వవిద్యాలయ ప్రాంగణాలు ప్రాంతీయవాద వేదికలు కాకూడదు. ప్రత్యేకంగా ఏదో ఒక వర్గానికే మాత్రమే పరిమితమై ఉండటం సరికాదు. అలాంటి సంస్కృతి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ తలెత్తింది. అదేమిటంటే ఇటీవల విశ్వవిద్యాలయ ప్రాంగణంలో బీఫ్‌ఫుడ్ పండుగ అని ఒకటి చేశారు. దీని కోసం యూనివర్సిటీ ప్రాంగణం లోనే అవులను ఎద్దులను వధించారు. ఎవరి ఆహారపు అలవాట్లు వారివి. అయితే అందుకు ఇలాంటి చోటే ఇతర ప్రాంతాలను వేదిక చేసుకోవాలి గాని యూనివర్సిటీ ప్రాంగణంలో ఇలాంటి పనులు చేయడమేంటి?

పి.రాజేష్, నెల్లూరు.

## మల్టీబ్రెయినర్

సద్యులలో వక్తలకు, జంతువులకు బ్రెయినింగ్ ఇచ్చేందుకు మంకీ బ్రెయినర్, క్యాట్ బ్రెయినర్, ర్యాబిట్ బ్రెయినర్‌లాంటి బ్రెయినర్లు ఉంటారు. పక్షులకు, జంతువులకు కూడా బ్రెయినింగ్ ఇవ్వాల మల్టీ బ్రెయినర్ కూడా ఉంటారు. రాష్ట్రం నుంచి రెండు పార్టీలు బ్రెయినింగ్ పొందేందుకు పోస్తున్న వెళ్ళాయి. వాటిలో పీసీసీ చీఫ్ పరిస్థితి "మా మధ్య సఖ్యతలేదు, మేమంతా బాధ్యత కలిగినవాళ్లం" ఇంతకు పూర్వం అధిరంజనం 2జీ స్పెక్ట్రమ్ పోటీ పట్టిలా విషయంలో ప్రణబ్ చెలుక మల్టీబ్రెయినర్ సోనియాగాంధీ చెప్పిన పలుకులే పలికారు. ఇలా ద్రుతి కాంగ్రెస్ చిలుకల సమాచారం!

పందులపాల రంగనాథం, నెల్లూరు.



## 'ప్రభా'తం

భవిష్యత్ ఎలా వుండబోతుందనేందుకు ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను, ఫలితాలను బట్టి బేరీజు వేయవచ్చు. దేశరాజకీయాలలో అధికారంలో వున్న కాంగ్రెస్‌కు అత్యంత గడ్డుకాలం ఎప్పటినుంచో మొదలైంది. అది రోజురోజుకూ తీవ్రం దుకుంటుండడం విశేషం. 2014లో రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని పగలు, రాత్రి తేడా లేకుండా కలలు కంటున్న కాంగ్రెస్ నాయకులకు జరుగుతున్న సంఘటనలు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి.

2009 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నేతలు సంతోషించదగ్గ పరిస్థితులేవీ లేవు. 2004-2009ల మధ్య యూపీఏ ప్రభుత్వం మొదటి ఇన్నింగ్స్‌ను సమర్థవంతంగానే ముగించింది. కాబట్టే దేశ ప్రజలు రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు అవకాశం కల్పించారు. కాని రెండో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టినప్పటినుండి అడుగులు తడబడసాగాయి. అన్నీ తప్పటడుగులే! దానికి తగ్గట్లుగానే ఫలితాలు. 2014లో రాహుల్‌ను ప్రధానిని చేయాలనుకున్నారు కాబట్టి ఆయన ఇమేజ్‌ను ఆమాంతం పెంచేందుకు చేసిన ప్రయత్నాలన్నీ నీరుగారిపోయాయి. ఆయన కాలుపెట్టిన ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ మలమలమాడిపోయింది. ఉత్తరప్రదేశ్ వంటి సొంత రాష్ట్రంలోనే కాంగ్రెస్‌కు రెండుసీట్లు ఎక్కువ తేలేకపోయింది ఆయన నాయకత్వం. అలాంటి నాయకత్వంలో కాంగ్రెస్ 2014ఎన్నికలను అధిగమిస్తుందా?

అప్పటిదాకా ఎందుకు... రేపు జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికలలోనే కాంగ్రెస్ బండారం బయటపడబోతుంది. దేశ రాజకీయచరిత్రలో ఇంతవరకు అధికారపార్టీ ప్రతిపాదించిన అభ్యర్థే రాష్ట్రపతిగా ఎంపికవుతూ వచ్చారు. కాని రేపటి రాష్ట్రపతిని కాంగ్రెస్‌పార్టీయే నిర్ణయిస్తుందా? లేక కాంగ్రెస్ భవిష్యత్‌ను నిర్ణయించే ప్రాంతీయపార్టీలు నిర్ణయిస్తాయా? కాంగ్రెస్‌కు ఇది అగ్నిపరీక్ష!

ఎన్డీఏ ప్రభుత్వహయాంలో అణుపితామహుడు అబ్దుల్‌కలాంను రాష్ట్రపతిగా ఎంపికచేయడం తెలిసిందే! ఆయన అభ్యర్థిత్వానికి దేశంలోని దాదాపు అన్ని రాజకీయపార్టీలు మద్దతు తెలిపాయి. రాష్ట్రపతిగా అబ్దుల్‌కలాం ఆ పదవికి వున్న ఔన్నత్యాన్ని కాపాడేలా సమర్థవంతంగా పనిచేశారు. ఆయన పనితీరు నచ్చబట్టే రెండోసారి కూడా ఆయనే రాష్ట్రపతి అయితే బాగుండునని భారతావని యావత్తు కోరుకుంది. ఎన్డీఏ పక్షాలు సైతం ఆయననే నిలబెట్టేందుకు ముందుకొచ్చాయి. కాని ఆయనను రెండోసారి రాష్ట్రపతి కాకుండా కాంగ్రెస్‌పార్టీ ముఖ్యంగా సోనియాగాంధీ అడ్డుకుంది. సోనియాకు ఆయనంటే పడదు. 2004ఎన్నికలలో పార్లమెంట్‌లో కాంగ్రెస్‌పార్టీకి మెజార్టీ సీట్లు వచ్చాక దేశ ప్రధాని పదవిని చేపట్టాలని ఉవ్విళ్లూరిన సోనియా ఆశలపై నీళ్లు చల్లింది ఆయనే! సోనియా విదేశీయురాలన్న కారణంగా ఆమె ప్రధాని పదవి చేపట్టడానికి రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు అడ్డువస్తున్నాయని ఆరోజు రాష్ట్రపతిగా వున్న కలాం చెప్పడంతో సోనియా వెనక్కి తగ్గి మన్మోహన్‌సింగ్‌ను ప్రధానిని చేసిందనేది విశ్వసనీయ సమాచారం. అది మనసులో పెట్టుకుని సోనియా రెండోసారి ఆయనను రాష్ట్రపతి కాకుండా అడ్డుకుంది. శ్రీమతి ప్రతిభాపాటిల్‌ను రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకుంది. కాని ఇప్పుడు అంతశక్తి సోనియాకు గాని, కాంగ్రెస్‌పార్టీకి గాని వుందా? అన్నది ప్రశ్న. కేంద్రంలో యూపీఏకు మద్దతునిస్తున్న సమాజ్‌వాది పార్టీ రాష్ట్రపతిగా మళ్లీ అబ్దుల్‌కలాం పేరును తెరమీదకు తెచ్చింది. అంతేకాదు దేశంలోని బలమైన ప్రాంతీయపార్టీల మద్దతు సమీకరణకు సమాజ్‌వాది తీవ్రంగా ప్రయత్నిస్తుంది. దేశంలో మూడోకూటమి ఏర్పాటుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్న పలు ప్రాంతీయపార్టీలు సమాజ్‌వాదీపార్టీ ప్రతిపాదనను అంగీకరిస్తున్నాయి. అబ్దుల్‌కలాం అభ్యర్థి అయితే ఎన్డీఏ పక్షాలు సైతం మద్దతుపలికే అవకాశాలున్నాయి. ఎన్డీఏతో పాటు సమాజ్‌వాది, తృణమూల్‌కాంగ్రెస్, బిజెడి, అన్నాడీఎంకె, డీఎంకె వంటి పార్టీలు రాష్ట్రపతి అభ్యర్థిగా కలాంకు మద్దతు తెలిపితే కాంగ్రెస్ మద్దతు అవసరం కూడా వుండదు. కాంగ్రెస్ కలాం అభ్యర్థిత్వానికి ఓకే అనుకుంటే అసలు ఎలక్షనే వుండదు. ఏకగ్రీవంగా రాష్ట్రపతిని ఎంపికచేసేయవచ్చు. కాని అంత విశాల హృదయం కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద లేదు. కలాంను మళ్లీ రాష్ట్రపతిగా ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ఏ మాత్రం అంగీకరించదు. ఏకగ్రీవంగా ఎన్నుకోలేకపోతే కలాం పోటీకి రారు. ఆ పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ఇతర ప్రాంతీయపక్షాలకు మధ్య విభేదాలు సహజం.

### కీలకపరీక్షగా అధ్యక్ష ఎన్నిక



2014 లోకసభ ఎన్నికలకంటే రాష్ట్రపతి ఎన్నికలలో నెగ్గుకురావడం కాంగ్రెస్‌పార్టీకి అగ్నిపరీక్షగా మారింది. యూపీఏలోని మిత్రపక్షాలే కాంగ్రెస్ ప్రతిపాదించే అభ్యర్థికి మద్దతు తెలిపే సూచనలు కనిపించడంలేదు. దీంతో కాంగ్రెస్‌కు విశ్వాసతో పర మద్దతు సమీకరణకు తీవ్రప్రయత్నాలు సాగిస్తుంది.

ఇప్పటికే కాంగ్రెస్‌కు తన మిత్రపక్షాలతో పొసగడం లేదు. యూపీఏకు మద్దతునిస్తున్నప్పటికీ కాంగ్రెస్‌కు, సమాజ్‌వాదీకి పడదు. బలమైన మిత్రపక్షంగా వున్న తృణమూల్‌కాంగ్రెస్‌లో సైతం తీవ్రస్థాయిలో విభేదాలున్నాయి. లాలూ నేతృత్వంలోని ఆర్జేడీతో కూడా కాంగ్రెస్‌కు పడడంలేదు. కాబట్టి కాంగ్రెస్ ప్రతిపాదించే అభ్యర్థికి ఈ పార్టీలు మద్దతు పలకడం సందేహమే!

బయటకు రావడంలేదుగాని కాంగ్రెస్ ఇప్పటికే ప్రణబ్ ముఖర్జీని అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తుంది. తాము రాష్ట్రపతి పదవికి నిలబెట్టే అభ్యర్థికి మద్దతు సమీకరణ ప్రయత్నాలలో కాంగ్రెస్ ఢిల్లీ నేతలు ప్రతి రాష్ట్రం తిరుగుతున్నారు. ప్రతి ప్రాంతీయపార్టీ నేతలను కలుస్తున్నారు. కేంద్రంలో వున్న అధికారపార్టీ రాష్ట్రపతి ఎంపిక విషయంలో ఆత్మరక్షణలో పడడం ఇదే ప్రథమం. అన్నీ సవ్యంగా జరిగి తాము ప్రతిపాదించిన అభ్యర్థి విషయంలో అందరి మద్దతును కూడగట్టగలిగితే కాంగ్రెస్ పరువు కొంతన్నా నిలబడుతుంది. ఏ మాత్రం తేడాలొచ్చినా... కాంగ్రెస్‌కు ఇక్కడనుండే బ్యాడ్‌టైం నడక మొదలై పరువుగంగస్థాయికి ఊపందుకుంటుంది.

## 'అంతర్'జాతీయం

- మాస్టర్‌బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ రాజ్యసభకు ఎంపికకావడం పట్ల గానకోకిల లతామంగేష్కర్ తన హర్షం ప్రకటించారు. క్రికెట్ ప్రపంచంలో తనదైన ముద్రవేసుకున్న సచిన్ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కూడా రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
- సచిన్‌ను రాజ్యసభకు ఎంపిక చేయడాన్ని శివసేన చీఫ్ బాలథాకరే ఖండించారు. దీనిని కాంగ్రెస్ చిత్రప్రదర్శనగా అభివర్ణించారు. సచిన్, అమితాబ్, హేమమాలిని వంటివారు రాజ్యసభకు వెళ్లడాన్ని గర్విస్తా... కాని అక్కడకు వెళ్లే ముందు వారి అవసరం ఎంత వుందనేది తెలుసుకోవాలన్నారు.
- ఉత్తరాఖండ్ కొత్త గవర్నర్‌గా నియమితులైన అజీజ్ ఖురేషి తన స్వామిభక్తిని ప్రదర్శించుకున్నారు. సోనియాగాంధీ ఆశీస్సుల వల్లే తాను గవర్నర్‌ను అయ్యానని ఆయన చెప్పుకున్నారు.
- సుదీర్ఘకాలం ఒక భూమికి రక్షకుడిగా వున్నంతమాత్రాన ఆ భూమిపై సంరక్షకునికి ఎలాంటి హక్కులు వుండవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాను కాపలాగా వున్న ఆస్తిపై తనకే హక్కు కల్పించాలంటూ ఒక వాచ్‌మెన్ వేసిన పిటిషన్‌పై సుప్రీం ఈ విధంగా స్పందించింది. అంతేగాక ఆస్తి యజమానిని కోర్టుకు లాగినందుకు వాచ్‌మెన్‌కు 25 వేలరూపాయల జరిమానా కూడా విధించింది.
- అల్‌ఖైదా నేత అమల్ అల్ జవహరి పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లోనే వున్నాడని అమెరికా పేర్కొంది. ప్రస్తుతం జవహరిని వేటాడే పనిలో అమెరికా దళాలున్నాయి.
- రాష్ట్రపతి ఎన్నికలలో కాంగ్రెస్ ప్రతిపాదించే అభ్యర్థిని బలపరచబోమని బీజేపీ అగ్రనేత సుష్మాస్వరాజ్ స్పష్టం చేసారు. ప్రాంతీయపార్టీలు బలపరుస్తున్న అభ్యర్థికి మద్దతునిచ్చే విషయం మాత్రం పరిశీలిస్తామన్నారు.
- సోమవారం అస్సాంలోని ధుబ్రి జిల్లాలో బ్రహ్మపుత్ర నదిలో పడవ మునిగి 103మంది మృతిచెందారు. పడవ నదీప్రవాహానికి మధ్యలో వుండగా గాలి చెలరేగడంతో బోల్తాపడింది. పడవలో 300మంది దాకా వుండగా 103మంది చనిపోయారు. పదులమంది గల్లంతయ్యారు.
- తెహల్కా డాట్‌కాం ఆపరేషన్‌లో ఆయుధ డీలర్ నుండి లక్షరూపాయల లంచం తీసుకుని రెడ్‌హ్యాండెడ్‌గా కెమెరాకు చిక్కిన బీజేపీ మాజీఅధ్యక్షులు బంగారు లక్ష్మణ్‌కు ఢిల్లీ కోర్టు నాలుగేళ్ల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానా విధించింది. ఎన్డీఏ ప్రభుత్వం వుండగా ఈ సంఘటన జరగడం తెలిసిందే!

## వార్త వ్యాఖ్య

వార్త :- నేతలంతా కలిసి కట్టుగా కనిపించాలి.
- సమన్వయకమిటీలో ఆజాద్ సూచన.

వ్యాఖ్య :- *మీకు కనిపించాలి... ప్రజలకు అలా వున్నారని అనిపించాలి!*

వార్త :- కాంగ్రెస్ దొంగలపార్టీ... జగన్‌ది గజదొంగలపార్టీ. - చంద్రబాబు.

వ్యాఖ్య :- *కాబట్టి తెలుగుదేశం వాటిని మించిపోవాలంటారు.*

వార్త :- కర్నాటకలో దారిమళ్లిన సోనియా కాన్వాయ్.

వ్యాఖ్య :- *ఆమె నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీయే దారిమళ్లింది లెండి!*

వార్త :- చిరుకు రాజకీయ చతురత తెలియదు. - హరిరామ జోగయ్య.

వ్యాఖ్య :- *తెలిస్తే రాజకీయాల్లోకి ఎందుకొస్తాడు?*

వార్త :- నేరస్థులు ఆరాధ్యులుగా మారుతున్నారు.
- జయప్రకాశ్ నారాయణ ఆవేదన.

వ్యాఖ్య :- *మరి సినిమాలలో వారినే హీరోలుగా చూపిస్తున్నారు కదా!*

వార్త :- మళ్లీ అవకాశమిచ్చినందుకు సంతోషం. - గవర్నర్ నరసింహన్.

వ్యాఖ్య :- *పాపం... తెలంగాణ నేతలకే ఆక్రోశం.*

వార్త :- ఒకరు సీఎం కావాలనుకోవడం వల్లే ఉపఎన్నికలు.
- జగన్‌పై పొంగులేటి వ్యాఖ్య.

వ్యాఖ్య :- *అక్కడ కాంగ్రెస్‌లో పదమంది కావాలనుకుంటున్నారు.*

వార్త :- గెలిపిస్తేనే... నిలుస్తారు. - కిరణ్, బొత్సలకు సోనియా వార్నింగ్.

వ్యాఖ్య :- *కాంగ్రెస్‌లో మీకో న్యాయం, వాళ్లకో న్యాయమా?*

వార్త :- వీలైనంత తొందరలో స్పందిస్తాం.
- తెలంగాణపై హోంమంత్రి చిదంబరం.

వ్యాఖ్య :- *వీలైనంత తొందర అంటే సంవత్సరాలలోనా? దశాబ్దాలలోనా?*

వార్త :- తెలుగువారి ఆత్మగౌరవాన్ని మంటగలిపారు.
- సీఎంపై బీసీ సంఘాల మండిపాటు.

వ్యాఖ్య :- *ఆయనకు తెలుగే రాదుకదా... ఆత్మగౌరవం గురించి ఎలా తెలుస్తుంది.*

వార్త :- గాంధీ లాంటి నేతలు రావాలి. - శాసనమండలి చైర్మన్ చక్రపాణి.

వ్యాఖ్య :- *అప్పుడొచ్చినదే గాడ్సే... ఇప్పుడు వీధికొక గాడ్సే!*



# టి.యస్.ఆర్. ప్రవేశంతో నూతనోత్సాహం

ఉపఎన్నికలను పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంటు స్థానానికి జరుగనున్న ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా టి.సుబ్బరామిరెడ్డి పోటీకి దిగుతుండడంతో వింజమూరు కాంగ్రెస్‌శ్రేణులలో నూతనోత్సాహం నెలకొంది. ప్రజాసంక్షేమ పథకాల అమలులో కీర్తిప్రతిష్టలు గడించిన దివంగత నేత డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి మరణానంతరం రాజకీయాలలో పెనుమార్పులు చోటుచేసుకున్న విషయం తెలిసిందే! అనంతరం జరిగిన కడప, పులివెందుల, కోవూరు ఉపఎన్నికలలో వై.యస్.ఆర్. కాంగ్రెస్‌పార్టీ ఘనవిజయం సాధించింది. ఈ నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పలువురు నేతలు ప్రకటనలు చేసినప్పటికీ ఓటమి భయం మాత్రం వెన్నాడుతుంది. ఈ తరుణంలో కాంగ్రెస్‌పార్టీలో వివాద రహితునిగా నిలిచిన నెల్లూరుజిల్లా ఇందుకూరుపేట మండలంకు చెందిన రాజ్యసభ సభ్యుడు కళాబంధు టిక్కవరపు సుబ్బరామిరెడ్డిని నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడంతో కాంగ్రెస్‌శ్రేణుల్లో వాడిన ఆశలు చిగురిస్తున్నాయి. అంతేగాక సుబ్బరామిరెడ్డి కళా సేవారంగాలతో పాటు జిల్లాలో సైతం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ప్రజల మనసు దోచుకొంటున్నారు. ఆయన రాష్ట్రవ్యాప్తంగా అందరికీ సుపరిచితులే గాక జిల్లాకుచెందిన వారు కావడం గమనించదగిన విషయం. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డిలకు దీటైన అభ్యర్థిగా టి.సుబ్బరామిరెడ్డిని కాంగ్రెస్ శ్రేణులు అభివర్ణిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు వింజమూరు మండలంలో కాంగ్రెస్ నాయకులు ప్రచార సన్నాహాలు చేస్తున్నారు.

# తీరంపై నిఘానేత్రం


## మెరైన్ సిఐ సిహెచ్ వెంకటేశ్వర్లు

తీరప్రాంత పరిరక్షణ ప్రతి ఒక్క మత్స్యకారుని బాధ్యతన్నారు నెల్లూరుజిల్లా మెరైన్ పోలీస్‌స్టేషన్ సిఐ సిహెచ్ వెంకటేశ్వర్లు. కావలి మండలపరిధిలోని తుమ్మలపెంట గ్రామంలోని పాఠశాలలో ఏప్రియల్ 29వ తేదీ మెరైన్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో జరిగిన "తీరప్రాంత పరిరక్షణ -సమీక్ష" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశరక్షణలో మత్స్యకారులు ముఖ్యపాత్ర పోషించాలని ఆయన కోరారు. సముద్ర జలాల్లో ఏవైనా పడవలు అనుమానాస్పదంగా తిరుగాడుతుంటే వెంటనే 1093 నెంబరుకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. తీరప్రాంత గ్రామాలలో తెలియనివారికి నివాస సౌకర్యం కల్పించకూడదని ఆయన హెచ్చరించారు. రిజిస్టర్‌కాని పడవలతో సముద్రంపై వేటకు వెళ్లరాదని, వీలైనంత వరకూ అందరూ కలిసి బృందంగా సముద్రంపై వేటాడేందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఏ ప్రాంతంలో వేటాడేందుకు వెళుతున్నారో, ఎన్ని రోజులు వెళ్తున్నారో వివరాలను సంబంధిత మత్స్యశాఖ అధికారులకు, గ్రామ సర్పంచ్‌కు ఖచ్చితంగా తెలియజేయాలని ఆయన ఆదేశించారు. వేటకు వెళ్ళే సమయంలో మత్స్యశాఖ అధికారులు జారీచేసిన టోకెన్‌ను తప్పనిసరిగా దగ్గర వుంచుకోవాలని మత్స్యకారులను కోరారు. సముద్రంలో ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే 1554 నెంబరులో సంప్రదించాలని సి.ఐ చెప్పారు. సమీక్షాసమావేశంలో కావలిరూరల్ సిఐ ప్రసాద్, ఎస్ఐ గిరిబాబు, కోస్టల్‌గార్డ్స్ ఎ.సి.ఆనందం, డి.ఆర్.సింగ్‌లు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో వెతలు

వేళాపాళా లేని విద్యుత్ కోతలతో ప్రజలు విసుగు చెందుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు నిర్ణీత సమయాలు ప్రకటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడం పట్ల ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. అసలే ఉదయగిరి మెట్టప్రాంతం కావడంతో వేడి వాతావరణం నెలకొని వుంటుంది. ప్రజలు ఉక్కపోతతో తల్లడిల్లిపోతుడటం ఒక శాపం కాగా పశుగ్రాసం కొరతతో మూగజీవాలు బక్కచిక్కి కబేళాలకు తరలుతున్నాయి. భూగర్భజలాలు పూర్తిస్థాయిలో అడుగంటిపోతున్నాయి. వింజమూరు, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు తదితర మండలాలలో రైతులు వర్షాధారంతో నిమిత్తంలేని మెట్టపంటలను సాగుచేస్తున్నారు. సాగునీటిబోర్లు పుష్కలంగా ఉన్న ప్రాంతాలలో మాత్రం రైతులు విద్యుత్ కోసం ఆరాటపడుతున్నారు. పలుచోట్ల విద్యుత్ సక్రమంగా లేక పంటలు నిలువునా ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సక్రమంగా విద్యుత్ అందించడంతో పాటు నిర్ణీతవేళలు ప్రకటించవలసిన అవసరముందని సర్వత్రా ప్రజలు భావిస్తున్నారు. లేనిపక్షంలో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# లయన్స్ గవర్నర్‌గా నెల్లూరు మహిళ



లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 324సి-6కు వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-2గా నెల్లూరుకు చెందిన లయన్ వై.అమృతవల్లి ఎన్నికయ్యారు. ఏప్రిల్ 29వ తేదీ ఒంగోలులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలలో ఆమె తన సమీపప్రత్యర్థిపై పదిఓట్ల తేడాతో గెలుపొందారు. జనరల్ కేటగిరిలో ఈ క్లబ్‌కు గవర్నర్‌గా ఎంపికైన మహిళ అమృతవల్లి కావడం రాష్ట్రంలోనే ప్రథమం. అమృతవల్లి గతంలో క్లబ్ అధ్యక్షురాలుగా, జోన్ ఛైర్‌పర్సన్‌గా, రీజియన్ ఛైర్‌పర్సన్‌గా అనేక పదవుల్లో సమర్థవంతంగా రాణించారు. జొన్నవాడ, రంగనాథ దేవస్థానం ట్రస్టీగా పనిచేసి ఆధ్యాత్మికంగా కూడా సేవ లందించారు. లయన్స్ సేవా కార్యక్రమాలలో ఆమె ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆమె భర్త పోటీల శివం అధినేత యడ్లపల్లి సురేష్ గతంలో లయన్స్ గవర్నర్‌గా పనిచేసి వున్నారు. లయన్స్ గవర్నర్‌గా ఎంపికైన అమృతవల్లికి 'లాయర్' అభినందనలు.

# టాపుపైన ప్రయాణీకులు పొంచివున్న ప్రమాదాలు

- వెంకటగిరి ఆర్టీసీ నిర్వాకం

వెంకటగిరి ఆర్టీసీ నిర్వాకంతో ప్రయాణీకులు నానాఅవస్థలు పడుతున్నారు. ఇటీవల వెంకటగిరి ఆర్టీసీ డిపో నుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బస్సులను గణనీయంగా తగ్గించేశారు. కేవలం మెయిన్ రోడ్ల పైన వున్న గ్రామాల వరకే బస్సులు నడుపుతున్న కారణంగా ప్రయాణీకులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రైవేటు వాహనాలు, ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. అప్పుడప్పుడూ స్పెషల్‌డ్రైవ్ పేరుతో అరకొరా బస్సులను ఏర్పాటుచేస్తున్నారు. ప్రయాణీకులకు బస్సు లోపల నిలుచునేందుకు కూడా వీలుకాని పరిస్థితి ఎదురవుతుంది. దాంతో బస్సు పై భాగాన కూర్చుని ప్రయాణించేందుకు కూడా సిద్ధమౌతున్నారు. బస్సు టాపుపై ప్రయాణం ప్రమాదకరమని తెలిసినా కూడా వారు అలానే ప్రయాణిస్తున్నారు. కండక్టరు ఎంతవారించినా వినని పరిస్థితి. ప్రైవేటు వాహనాలు, ఆటోలు భారీ చార్జీలు వసూలు చేస్తుండడంతో విధిలేక ఇలా ప్రయాణించాల్సి వస్తుందని ప్రయాణీకులు వాపోతున్నారు. వెంకటగిరి రూరల్ వరకూ తీసుకుంటే మెయిన్‌రోడ్డులో గల గ్రామాలు తప్ప మిగిలిన 20కి పైగా గ్రామాలకు బస్సుసౌకర్యం లేదు. వెంకటగిరి రావాలన్నా, తిరిగి గ్రామానికి వెళ్లాలన్నా, మరే సందర్భమైనా, ఆటోలపైనా, ప్రైవేటు వాహనాల పైనా ఆధారపడాల్సి వస్తుంది. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని వెంకటగిరి ఆర్టీసీడిపోవారు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# ఎన్నికలంటే ఎన్నో తిప్పలు

ఎన్నికలంటేనే పనులకు ప్రతిబంధకమవుతున్నాయి. కోవూరు ఉపఎన్నికలప్పుడు జనంగాని, వ్యాపారులుగాని, అధికారులుగాని నానారకాలుగా ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల కోడ్ అమలులో వుంటే జిల్లావ్యాప్తంగా ఎక్కడా అభివృద్ధి పనులు జరగవు. కొత్తపనులకు శ్రీకారాలు వుండవు. ప్రజలకు అధికారులు అందుబాటులో వుండరు. ఒక చిన్న పని కోసం తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లినా, పోలీస్‌స్టేషన్‌కు పోయినా తహాశీల్దార్ గాని, ఎస్ఐగాని చిక్కరు. ఎప్పుడు వెళ్లారయ్యా అంటే ఎన్నికల విధులకు అని సమాధానం వస్తుంది. ఇక ఎన్నికలలో ధనప్రవాహాన్ని నియంత్రించడానికి ప్రతి ఊరికొక చెక్‌పోస్ట్ పెడతారు. ఓటర్లకు పంచడానికి డబ్బును తీసుకెళ్లే నాయకులు ఈ చెక్‌పోస్టుల మీదుగానే వెళతారా? లేంటి. వారి మార్గాలు వారికుంటాయి. మొన్న కోవూరు ఉప ఎన్నికలలో కూడా విస్తృతంగా తనిఖీలు చేసారు. కాని పోలీసులకు సన్నా, చిన్న వ్యాపారులు వ్యాపారలావాదేవీలకు డబ్బులు తీసుకెళుతూ పట్టుబడ్డారే కాని రాజకీయపార్టీల డబ్బు ఎక్కడా దొరకలేదు. పట్టుబడకుండా ఓటర్ల చేతికి చాలా సేఫ్టీగా కోట్ల రూపాయలు చేరాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి. పోలీసుల తనిఖీలలో రాజకీయ నాయకులెవరూ చిక్కరు. వ్యాపారులు, అవసరపనుల మీద డబ్బులు తీసుకెళ్లేవాళ్లే దొరుకుతారు. ఈ నెలంతా కూడా పోలీసుల భయంతో వ్యాపారులు లావాదేవీలను మానుకోవాల్సిందే... వ్యాపారాలను మూతేసుకోవాల్సిందే! ఎవరి ఖర్మకొచ్చినట్లో ఈ ఎన్నికలు.

# పౌష్టికాహార వితరణ



పాఠశాలల వేసవి సెలవుల కారణంగా ఎసి.సుబ్బారెడ్డి స్టేడియంకు ఆడుకొనేందుకు వచ్చే పిల్లలకు, స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రతి ఏడాదీ మే నెలలో పౌష్టికాహారంను ప్రతిరోజూ అందజేయటం ఆనవాయితీ. అదే విధానాన్ని కొనసాగిస్తూ మే ఒకటవ తేదీన 500మంది పిల్లలకు పాలు, కోడిగ్రుడ్లు అందజేశారు. వాకర్ బి.సుందరరామిరెడ్డి కోడిగుడ్లు, మురళీకృష్ణ హజరత్‌బాబు పాలు వితరణ చేయటం జరిగింది. ఇలా మే నెల మొత్తం స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ వారు పౌష్టికాహారంను పిల్లలకు అందజేయటం హర్షణీయం. ఈ కార్యక్రమంలో ఎసి సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యస్.రాఘవేంద్రశెట్టి, కార్యదర్శి యస్.బలరామయ్యనాయుడు, కార్యవర్గసభ్యులు యస్.రమేష్, డి.రమణయ్య, జి.ఓబులరెడ్డి, యం.పెంచలరెడ్డి, పి.యస్.ప్రసాద్‌రావు, వి.రంగారావు, బి.శేషగిరిరావు, కె.రవిచంద్ర, యస్.యం.బాషా, పి.దయాకరరెడ్డి, బి.సుందరరామిరెడ్డి, వి.నందగోపాల్, బి.వెంకటేశ్వర్లు, కిలారి తిరుపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులకు పింఛన్లు ఇవ్వాలి

## సేవాసంఘం అధ్యక్షుడు టి.సి.యం నాయుడు

రాష్ట్రంలో 70లక్షల మంది వికలాంగులున్నారని, అందరికీ పింఛను సౌకర్యం కలగజేయాలని వికలాంగుల సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు టి.సి.మాల్యాద్రినాయుడు డిమాండ్‌చేశారు. ఆదివారం కొండాపురం మండలంలోని సాయిపేట ఉన్నత పాఠశాలలో జరిగిన వికలాంగుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయ హక్కులకోసం ప్రతి వికలాంగుడు ఒక సైనికుడిలా పోరాటం చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అన్ని రాజకీయపార్టీలు కూడా వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోవాలన్నారు. కొండాపురం మండలంలో అర్హులయిన వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, పింఛన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని వికలాంగులు పాల్గొన్నారు.

# కాలదర్పం

## ముంగమూరు మాతృమూర్తి కన్నుమూత



నెల్లూరునగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాతృమూర్తి భారతమ్మ ఏప్రిల్ 27వ తేదీ తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 81సంవత్సరాలు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. పెద్దకుమారుడు వి.శ్రీధర్‌రెడ్డి కీర్తిశేషులు కాగా, రెండోకుమారుడు శ్రీధరకృష్ణారెడ్డి నెల్లూరుఎమ్మెల్యేగా ఉన్నారు. తన కళ్లు ఇంకొకరికి వెలుగును చూపించాలనే ఆశయంతో ఆమె గతంలోనే తన కళ్లను దానం చేసి వుండడంతో మోదన్ కంటి వైద్యశాల వైద్యులు ఆమె నేత్రాలను సేకరించారు. రాజ్యసభసభ్యుడు మెగాస్టార్ చిరంజీవి ఫోన్‌లో ముంగమూరును పరామర్శించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, నెల్లూరు లోక్‌సభ తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి, తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు బీద రవిచంద్ర, వివిధ పార్టీల నాయకులు, నగర ప్రముఖులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. 28వ తేదీ జరిగిన ఆమె అంత్యక్రియలలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. భారతమ్మ మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.

# "సెజ్"ల వల్ల యువతకు ఉపాధి



సెజ్ పరిధిలో యువతకు ఉపాధి లభించి ప్రజల జీవనవిధానం మెరుగు పడిందని, పన్నుల రూపేణా ప్రభుత్వానికి ఆదాయం సమకూరిందని భారత ప్రభుత్వ పరిశ్రమల, కామర్స్ మంత్రిత్వశాఖ ముఖ్య కార్యదర్శి డా॥రాహుల్ ఖల్లర్ తెలిపారు. తడ దగ్గరున్న "శ్రీ సిటీ" సెజ్ బిజినెస్ సెంటర్‌లో ఏప్రిల్ 28న జరిగిన పరిశ్రమల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆంధ్ర, తమిళనాడుల్లో విద్యుత్‌కొరత తీవ్రంగా వుందని ఈ సమస్య నుంచి పరిశ్రమలను కాపాడేందుకు కృషిచేస్తామని అన్నారు. శ్రీసిటీ నుంచి చెన్నైకి త్వరగా చేరుకొనేలా రోడ్డు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. శ్రీసిటీ యం.డి రవిసన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీలో ప్రస్తుతం 25 పరిశ్రమలు నడుస్తుండగా, మరో 25నిర్మాణంలో వున్నాయని తెలిపారు. 6వేల మంది ప్రస్తుతం ఉపాధి పొందుతుండగా మూడేళ్ళలో 50వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషిచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కామర్స్, పరిశ్రమల డైరెక్టర్ సంజీవ్‌సింగ్, వైజాగ్ సెజ్ డెవలప్‌మెంట్ కమీషనర్ ఎస్.కిషోర్, శ్రీసిటీ డెవలప్‌మెంట్ కమీషనర్ అనిల్‌కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

## అందరిని అలరించే
# "అందరికీ దండంపెడతా"



'అందరికీ దండం పెడతా' కవితాసంపుటిని ఆవిష్కరిస్తున్న అతిథులు

అటు పత్రికారంగంలో సీనియర్ జర్నలిస్టుగా ఇటు సాహిత్యసీమలో ప్రముఖ కవిగా తన పాళీకి పదునుపెడుతూ తన రచనలతో కదంతొక్కిస్తూ అందరి మన్ననలు పొందుతున్న మద్దూరి శ్రీనివాసులు నిన్నగాక మొన్న "వాన" దీర్ఘ కవితతో ఎంతోమంది హృదయాలను ఆర్ద్రతలో ముంచెత్తాడు. తెలుగు పలుకు బడిని మెళకువగా ఒడిసి పట్టుకొని తన కవిత్వంలో నూతన ఒరవడిని సృష్టించే ఆయన కలంలోంచి తాజాగా వెలువడిన "అందరికీ దండంపెడతా" కవితా సంపుటిని ఈనెల 2న టౌనుహాలులో సంగీత గేయధార సృష్టికర్త డా॥వి.బి.సాయికృష్ణ యాచేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పదబంధాలతో, వినూత్నంగా విషయాన్ని వ్యక్తీకరించే వాడే సిసలైనకవి అని, అటు వంటి కవే మద్దూరి అని పేర్కొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సినీరచయిత నెల్లూరీయులు వెన్నెలకంటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అందరికీ పరిచితమైన విషయాలను మద్దూరి కొత్త పదబంధాలు, పదప్రయోగాలతో విలక్షణంగా కవిత్వీక రిస్తారని తెలిపారు. ముఖ్యఅతిథులు వెన్నెలకంటి రాజేంద్రప్రసాద్ పి.కృష్ణమూర్తి, వాకాటి విజయకుమార్‌రెడ్డి, కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టి.వి.నరసింహం, తుంగా శివప్రసాద్‌రెడ్డి, యస్వీ కృష్ణ, ఈదూరు సుధాకర్, సమక్షంలో డా॥సాయికృష్ణ యాచేంద్ర ఆవిష్కరించిన కవితాసంపుటిని ప్రముఖ రంగస్థలనటులు ఎస్.ఎల్.నరసింహం స్వీకరించారు. కళాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చిన్ని నారాయణరావు హృద్యంగా స్వాగతం పలికారు. సినీసంగీత విభావరిలో నాదప్రియ, శ్రీకళ, శ్రేయ, రాజలక్ష్మి, అనూషలు ఆలపించిన గీతాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమాన్ని కళాంజలి అనంత్, డా॥ఎం.సుబ్రహ్మణ్యం, ఎన్.కృష్ణకుమార్, వై.విశ్వనాథం, పి.విష్ణువర్ధన్‌రెడ్డిలు శోభాయమానంగా నిర్వహించారు.

# బాధ్యతలు స్వీకరించిన సిఐలు

నెల్లూరు సీసీఎస్ సిఐగా పి.వీరాంజనేయరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు నగర సిఐగా నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకుని ఐదో సంవత్సరంలో అడుగుపెట్టి తనకొక ట్రాక్‌రికార్డును ఏర్పరుచుకున్న వీరాంజనేయరెడ్డిని ఉపఎన్నికల కారణంగా సీసీఎస్‌కు బదిలీ చేయడం జరిగింది. ఈమేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే క్రైం సిఐగా వున్న సురేష్‌కుమార్‌రెడ్డిని నెల్లూరు నార్త్‌సిఐగా బదిలీచేయగా, ఆయన కూడా బాధ్యతలు స్వీకరించారు.

## కళాంజలి కానుక...
# కళాకారుల డైరెక్టరీ



కళాకారుల డైరెక్టరీని ఆవిష్కరిస్తున్న అతిథులు

కొన్ని పనులు చూడడానికి మనకు చాలా చిన్నవిగా అనిపిస్తాయి. కాని అవి ఆచరణలో పెడితే వాటివల్ల ఎంత ఉపయోగమో ప్రయోగాత్మకంగా తెలిసొస్తుంది. ఎంతటి పెద్ద నిర్మాణానికైనా ఒక చిన్న ఇటుకరాయితో మొదలుపెడతాము. కళా కారులు అనే వాళ్ళను ఈ లోకం ఫ్యూజ్‌కాలిన బల్బుల్లాగా చూస్తుంది. వెలుగులిచ్చినంతవరకే ఆ బల్బును ఇంట్లో వుంచుకుంటాం... కాలిపోగానే బయటపడేస్తాం. కళాకారులను అంతే! వాళ్ళు మంచి లైమ్‌లైట్‌లో వున్నప్పుడు అందరూ పట్టించు కుంటారు. వాళ్ళు కొంచెం తెరమరుగు కాగానే వాళ్ళు ఎదురు పడ్డా పక్కకుతప్పుకుని పోతుంటారు. కాని జిల్లా నలుమూలలా వున్న కళాకారులందర్నీ వెలుగులోకి తీసుకురావాలని, వారి చిరునామాలు ప్రతిఒక్కరి ఇళ్ళలో వుండాలనే తపనతో 'కళాంజలి' అనంత్ ఓ చిరుప్రయత్నం చేశాడు. జిల్లాలోని అన్ని రంగాలకు చెందిన కళాకారుల చిరునామాలతో 'కళాకారుల డైరెక్టరీ'ని రూపొందించాడు. తనకు తగినంత ఆర్థికశక్తి లేకపోయినా తన ప్రయత్నానికి అది అడ్డురాకుండా చేసుకున్నాడు. ఏప్రిల్ 29వ తేదీన నెల్లూరు పురమందిరంలో ప్రముఖ సంగీత దర్శకుడైన సాలూరు వాసూరావు చేతుల మీదుగా ఈ డైరెక్టరీని ఆవిష్కరింపజేశాడు.

ఈ సందర్భంగా జరిగిన సాలూరి రాజేశ్వరరావు స్మారక సంగీత విభావరి వీనులవిందు చేసింది. నాదప్రియ, సుగంధిని, వి.యల్.శ్రీకళ, సర్వేపల్లి శ్రేయ, యం.అనూష, రాజ్యలక్ష్మి, బాలకామేశ్వరరావు, రత్నంలు దివంగత ప్రఖ్యాత సంగీత దర్శకులు డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు స్వరపరిచిన సినీ గీతాలను మృదుమధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు కుమారుడైన ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి వాసూరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ త్వరలో లలిత సంగీత అకాడమీని ప్రారంభిస్తానని, అందులో ఈ వేదికపై పాటలు పాడిన చిన్నారులచే కొన్ని గీతాలు పాడించి డి.వి.డిని విడుదల చేస్తానని ప్రకటించారు. నేటి సినీగీతాలలో సాహిత్యం కరువై, అస్పష్ట సంగీతం ప్రముఖస్థానంలో కొనసాగు తుందని బాధను వ్యక్తంచేశారు. తదుపరి సాలూరి వాసూరావు దంపతులను "కళాంజలి" తరపున పుష్పమాల, జ్ఞాపిక, శాలువాలతో గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు ఎస్వీ రామారావు, నాట్యకళాకారుడు ఆదర్శ్, చిన్నారి గాయకులు నాదప్రియ, సుగంధినిలకు కళాంజలి పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ హోటల్స్ యం.డి. వీరిశెట్టి హజరత్‌బాబు, మోడరన్ స్కూల్స్ కరస్పాండెంట్, వాకాటి విజయ కుమార్‌రెడ్డి, "లాయర్" వారపత్రిక సంగ్రాహకులు తుంగా శివప్రభాత్‌రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి అజయ్ కుమార్, నందగోపాల్, నిర్మల ఏజన్సీస్ అధినేత నరసింహారెడ్డి, టి.వి.నర సింహం, నలుబోలు బల రామయ్యనాయుడులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికీ పదికాలాలపాటు ఉపయోగపడేలా 'కళాకారుల డైరెక్టరీ'ని రూపొందించిన కళాంజలి అనంత్‌కు 'లాయర్' అభినందనలు.



సాలూరు వాసూరావు దంపతులకు సత్కారం


కృతజ్ఞతలు

తేది.29.04.2012న ఒంగోలులో
LIONS CLUBS INTERNATIONAL DISTRICT 324C-8 కు
జరిగిన ఎన్నికలలో VICE DISTRICT GOVERNER-II గా
నాకు మీ అమూల్యమైన ఓటును వేసి
గెలిపించినందులకు లయన్స్‌క్లబ్ సభ్యులందరికీ
కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



మీ సేవాభిలాషి...
Lion Y. AMRUTHAVALLI
VICE DIST. GOVERNER - II (ELECT)
DIST. 324C-8
Cell: 92464 33911

PDF Compressor Free Version




# ఫలించిన 50ఏళ్ల కల

## 150కోట్లతో... నెల్లూరుకు మెడికల్ కళాశాల
## 750 కోట్లతో... ఉదయగిరికి సోమశిల జల

### టీఎస్ఆర్ అడుగుపెట్టిన వేళావిశేషం



గొడ్డొచ్చిన వేళ... బిడ్డొచ్చిన వేళ అంటారు. నెల్లూరు రాజకీయాలలోకి డా॥ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి అడుగు పెట్టిన వేళావిశేషమేమోగాని... నెల్లూరుజిల్లా ప్రజలకు సుదీర్ఘకాలంగా అందనిద్రాక్షలా ఊరిస్తున్న రెండు అద్భుతమైన, అనిర్వచనీయమైన, అపూర్వమైన కోరికలు నెరవేరబోతున్నాయి. భావితరాలకు బంగారు బాటలు వేసే రెండు కార్యక్రమాలకు త్వరలో నెల్లూరు వేదికకాబోతుంది.



నెల్లూరులో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రతిపాదన నిన్నటిది కాదు... మొన్నటిది కాదు. ఏ.సి.సుబ్బారెడ్డి, దాత దొడ్ల సుబ్బారెడ్డి వంటి మహనీయులు పరితపించారు. అందుకోసం తీవ్ర ప్రయత్నాలు కూడా చేసారు. కాని వారి ఆశయాలు ఆచరణరూపం దాల్చలేకపోయాయి.

జిల్లా నుండి ఎందరో మంత్రులు, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులుగా పనిచేసారు. ప్రభుత్వ వైద్యకళాశాల హామీలకే పరిమితమవుతూ వచ్చింది గాని ఆచరణకు నోచుకోలేదు. నెల్లూరులో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటుకు డియస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం ఎంతో అనువుగా వుంటుంది. దాదాపు 120ఎకరాల స్థలం ఇది. ఇంత అవకాశమున్నా ఇంతవరకు మెడికల్ కాలేజీ రాలేదు.

కాని తిక్కవరపు సుబ్బరామిరెడ్డితో పాటే ఆ మెడికల్ కళాశాల నెల్లూరు వస్తుండటం విశేషం. నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపినట్లుగా తెలుస్తుంది. మెడికల్ కాలేజీకి అనుమతినివ్వడంతో పాటు అందుకుగాను ప్రభుత్వం 150కోట్ల రూపాయలు మంజూరు కూడా చేసినట్లు సమాచారం.

ఇక టీఎస్ఆర్‌తో కలిసి నెల్లూరుజిల్లాకు నడిచొస్తున్న రెండో వరం సోమశిల-ఉదయగిరి హైలెవల్ కెనాల్. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో వున్న సోమశిల నీళ్లను జిల్లాకు చివరవున్న వెంకటగిరి, సూళ్లూరుపేట ప్రజలు కూడా వాడుకుంటున్నారు. కాని పాతిక కిలోమీటర్ల దూరంలోవున్న ఉదయగిరి ప్రాంతవాసులు మాత్రం వాడుకోలేకపోతున్నారు. ఇది ఎత్తుప్రాంతం కావడంతో సోమశిల నీళ్ల భాగ్యం లేకుండాపోయింది. జిల్లాలో సోమశిల నీళ్లు దక్కనిది ఈ ఒక్క ప్రాంతానికే! వై.యస్.రాజశేఖరరెడ్డి సిఎంగా వున్నప్పుడు ఉదయగిరి ప్రాంతానికి సోమశిల నీళ్లు అందించాలనే సంకల్పంతో హైలెవల్ కెనాల్ ప్రతిపాదనలు తెచ్చారు. అయితే ఆయన మరణంతో ఆ ప్రతిపాదనలు మరుగునపడ్డాయి. ఇటీవల రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దీని కోసం చొరవ చూపారు. సోమశిల హైలెవల్ కాలువ ద్వారా ఉదయగిరి, మర్రిపాడు, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడు, సీతారాంపురం మండలాలలో ఎన్ని వేల ఎకరాలు బీళ్లకు నీళ్లు పారుతాయో, ఎన్ని ఇళ్లకు తాగునీళ్లు అందుతాయో ముఖ్యమంత్రికి వివరించారు. నెలక్రితం మెట్టప్రాంతం నుండి పెద్దసంఖ్యలో రైతులు ప్రత్యేకంగా బస్సుల్లో హైద్రాబాద్ వెళ్లి ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిని కలసి సోమశిల హైలెవల్ కెనాల్ కావాలని కోరడం, ఆయన ఆ మేరకు హామీ ఇవ్వడం జరిగింది.

ఆనం రామనారాయణరెడ్డి చొరవ, టి.సుబ్బరామిరెడ్డి అభ్యర్థిత్వం... అన్నీ కలిసొచ్చి సోమశిల హైలెవల్ కాలువ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 750కోట్ల రూపాయలు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికల కోడ్ అమలులో వుండడంతో ఈ రెండు వరాలను అధికారికంగా ప్రకటించలేకపోతున్నట్లు తెలుస్తుంది.

అయితే మాత్రం ఈ రెండు కార్యక్రమాలు నెల్లూరు ప్రజలకు వరాలే అనుకోవచ్చు. ఇందుకోసం కష్టపడి సాధించిన నాయకులు అభినందనీయులు.

## టీఎస్ఆర్ ఇంట్లో నేతల సమాలోచనలు

### గెలుపుకోసం వ్యూహాలు

నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీ ఉపఎన్నికలలో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలు ఈ ఉపఎన్నికలపై ప్రత్యేకదృష్టి సారించడంతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఒక లోక్‌సభ, ఒక అసెంబ్లీ ఎన్నికలకు వేదికగా వున్న నెల్లూరుజిల్లా కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది.

గురువారం 3వ తేదీ హైద్రాబాద్‌లో నెల్లూరు ఎన్నికలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. ఉదయం అల్పాహారవిందు భేటీ ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి నివాసంలో, మధ్యాహ్నం రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో విందు సమావేశం జరిగింది. సాయంత్రం నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి ఇంట్లో తేనీటి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి పితాని సత్యనారాయణ, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాగుంట మహీధర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఉదయగిరి కాంగ్రెస్ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి, మాజీఎమ్మెల్యేలు మాదాల జానకిరామ్, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, పి.చెంచల బాబుయాదవ్, చాట్ల నరసింహారావు, ఇంకా పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ సమావేశాలలో పాల్గొన్నారు. నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## మళ్లీ రాజకీయాల్లోకి...



నెల్లూరు నగరపాలకసంస్థ తొలిమేయర్ పులిమి శైలజ ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా వుండడం తెలిసిందే! ఇప్పుడు జగన్ సారథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా రెండవ అధ్యాయాన్ని మొదలుపెట్టాలని ఆమె నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

## ద్వారక... వైయస్సార్సీలో చేరిక!



మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించాక ఆ పార్టీ కోసం నెల్లూరు నగరంలో చొక్కాలు చించుకున్నవారిలో ముక్కాల ద్వారకానాథ్ మొదటివరుసలో నిలిచాడు. ఆర్యవైశ్య వర్గానికి చెందిన ద్వారక చురుగ్గా వుంటాడు. చిరంజీవి పార్టీ పెట్టాక అందులో చేరాడు. 2009అసెంబ్లీ ఎన్నికలలో పీఆర్పీ నుండి నెల్లూరు నగరం సీటును ఆశించాడు. ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డికి సీటిచ్చినా బుద్ధిగా పనిచేసాడు. చిరంజీవి పీఆర్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసాక ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరాడు. ఎమ్మెల్యే సీటు అంటే ఎలాగూ రాలేదు... కనీసం మేయర్ పోస్టుకైనా తన పేరును ప్రతిపాదిస్తారని ఎదురుచూస్తూ వచ్చాడు. కాని పార్టీ నుండి అటువంటి హామీ ఆయనకు రాలేదు.

ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ నుండి మేయర్‌గా రంగంలోకి దిగినా దండగనుకున్నాడు. ఇంకేముంది వలసపక్షుల్లో ఒకడిగా మారిపోయాడు. సోమవారం వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేకపాటి గౌతమ్‌రెడ్డి, పి.అనిల్‌కుమార్ తదితరుల సమక్షంలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ కండువా భుజాన వేసుకున్నారు.

ఆర్యవైశ్య వర్గానికి చెందిన స్పందన ప్రసాద్ కూడా రాష్ట్రంలో వున్న అన్ని పార్టీలు తిరిగి, ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరడం విశేషం.

## కార్పొరేషన్‌కు పెట్రోల్‌బంకు

నెల్లూరు సంతపేటలోని కలరాషెడ్ ప్రాంతంలో నెల్లూరు నగరపాలకసంస్థ సొంతంగా పెట్రోల్‌బంకును ఏర్పాటు చేసుకుంటుంది. భారత్‌పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఈ పెట్రోల్‌బంకును ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీకి కూడా సొంతంగా పెట్రోల్‌బంకు లేదు. తొలిపెట్రోల్‌బంకును నెల్లూరు నగరపాలకసంస్థ ఏర్పాటు చేస్తుండడం గమనార్హం. గుజరాత్‌లోని సూరత్ మున్సిపాలిటీ తొలి పెట్రోల్ బంకును ఏర్పాటు చేసుకోగా, రెండో పెట్రోల్‌బంకు నెల్లూరుదే కావడం విశేషం.

## పందెం నీకా... నాకా...




ఉపఎన్నికల సమరానికి రాజకీయపార్టీలు సన్నద్ధమయ్యాయి. ఎన్నికలంటే ఒకప్పుడు అభ్యర్థుల ఎంపిక సమస్యగా వుండేది. ఇప్పుడు అభ్యర్థులు దొరకడం సమస్యగా మారింది. భవిష్యత్ రాష్ట్ర రాజకీయాలను శాసించగల ఈ ఉపఎన్నికలలో నెల్లూరు జిల్లా కీలకం కాబోతుంది. ఎందుకంటే ఇక్కడ ఒక అసెంబ్లీతో పాటూ ఒక లోక్‌సభకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. రాష్ట్ర రాజకీయాలే కాదు, జాతీయ రాజకీయాలు ఏ విధంగా వుండబోతున్నాయనేదానికి నెల్లూరుజిల్లా కొలమానం కాబోతుంది.

నెల్లూరు లోక్‌సభకు మూడు ప్రధానపార్టీలైన కాంగ్రెస్ (తిక్కవరపు సుబ్బరామిరెడ్డి), తెలుగుదేశం(వంటేరు వేణుగోపాలరెడ్డి), వైయస్సార్ కాంగ్రెస్(మేకపాటి రాజమోహన్‌రెడ్డి)లకు అభ్యర్థులు ఖరారు కావడం తెలిసిందే!

ఇక ఉదయగిరి అసెంబ్లీ బరిలో ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేసిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ తరపున బరిలో వుండగా, ముందుగా అనుకున్నట్లే తెలుగుదేశం అభ్యర్థిగా బొల్లినేని రామారావు ఖరారు కావడం జరిగింది. ఇక తర్జనభర్జనల అనంతరం ఉదయగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డిని రంగంలోకి దించారు.

ఉదయగిరి ఎన్నికలు మూడుపార్టీలకు ప్రతిష్టాత్మకమే అయినా జగన్ హవా ఏ స్థాయిలో వుందనేదానికి ఉదయగిరి వేదిక కానుంది. ఇటీవల జరిగిన కోవూరు ఉపఎన్నికలలో నన్ను చూసి కాదు... జగన్‌ను చూసి ఓటెయ్యండంటూ వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రచారం చేసుకోవడం తెలిసిందే! గెలిచిన తర్వాత ఆ మాట మార్చాడనుకోండి... అది వేరే సంగతి. రేపు ఉదయగిరిలో బరిలో వున్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి కూడా జగన్ హవానే ప్రధాన ఆధారం.

తెలుగుదేశం అభ్యర్థి బొల్లినేని రామారావు తొలిసారి రంగంలోకి దిగుతున్నాడు. పార్టీ ఓటుబ్యాంకు కొంతవుంది. ఆర్థికంగా మేకపాటితో పోటీ పడగలడు. అన్నింటికిమించి కమ్మ సామాజిక వర్గం ఓట్లు బలంగా వున్నాయి. అయితే చంద్రబాబు పట్ల ప్రజలలో నమ్మకంలేదు. అదే ఆయనకు పెద్దమైనస్.

కంభం విజయరామిరెడ్డి తెలుగుదేశంతరపున అయితే గట్టి నాయకుడే! కాని కాంగ్రెస్‌లో ఎంత వరకు రాణించగలడో చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ కేడర్ అంతా చిన్నాభిన్నమైంది. కాంగ్రెస్ కార్యకర్తలు చాలావరకు వైయస్సార్ కాంగ్రెస్‌లోకి వెళ్లిపోయారు. కంభం తెలుగుదేశాన్ని వదిలి కాంగ్రెస్‌లోకి వెళ్లినా అక్కడనుండి పెద్దగా కేడర్‌ను లాక్కుపోలేకపోయాడు. మరి కంభం ఎంతవరకు బండిని లాగించగలరో చూడాలి.

ప్రకాశంజిల్లా రాజకీయాలపై కూడా నెల్లూరు నాయకులు ప్రభావం చూపుతున్నారు. ఒంగోలు శాసనసభ ఎన్నికల బరిలో కాంగ్రెస్ కార్యకర్తల ఒత్తిడిమేరకు శ్రీమతి మాగుంట పార్వతమ్మ బరిలోకి దిగారు. మాగుంట కుటుంబానికి ప్రకాశంజిల్లాతో ఎనలేని అనుబంధముంది. ఒంగోలు ప్రజలతో 1992నుండి పరిచయాలు పెనవేసుకున్నాయి. 1992లో ఒంగోలు లోక్‌సభ నుండి స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి పోటీచేసి విజయం సాధించారు. ఎంపీగా ఒంగోలు ప్రజలు తమ జీవితాంతం మరచిపోలేని చిరస్మరణీయ సేవలందించారు. ఆయన మరణానంతరం 1996లో జరిగిన ఎన్నికలలో ఒంగోలులోక్‌సభ నుండి మాగుంట పార్వతమ్మ పోటీచేసి అఖండ విజయం సాధించారు. 1998, 1999, 2004, 2009 ఎన్నికలలో ఒంగోలు నుండి మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీ చేయడం జరిగింది. 2004లో పార్వతమ్మ కావలి అసెంబ్లీ నుండి పోటీచేసి గెలుపొందారు. 2009ఎన్నికలలో ఆమె పోటీకి దూరంగా వున్నారు.

కాని ఇప్పుడు ఒంగోలులో కాంగ్రెస్‌ను నిలబెట్టాలంటే ఆమే దిక్కయ్యారు. ఒంగోలు ప్రజలు సుబ్బరామరెడ్డిని ఇంకా మరచిపోలేదు. అందుకే పార్వతమ్మను తమ నాయకురాలిగా తీసుకెళ్లారు. మరి జగన్‌గాలి బలంగా వున్న ఈ సమయంలో ఒంగోలు ప్రజలలో మాగుంట కుటుంబం పట్ల వున్న ప్రేమాభిమానాలు వారికి ఎంతవరకు సహకరిస్తాయో చూడాలి.


## మేషం



అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

వృత్తి వ్యాపార ఉద్యోగాలలో అధికారుల వల్ల కొద్ది చికాకులుంటాయి, సొంతపనులు, శుభకార్యపనులందు ఒత్తిడి ఆందోళన ఉంటుంది. ఆకస్మిక ప్రయాణాలుండ వచ్చును. బంధువర్గ అనారోగ్య వార్తలువింటారు. వ్యాపారాలలో, సొంతవ్యక్తులందు క్రొత్త పథకాలతో ముందుకు సాగుతారు. అయితే ఆదాయానికిమించిన ఖర్చుల వల్ల ఆర్థిక ఇబ్బందులుంటాయి. దైవకార్యాలలో పాల్గొంటారు.

## వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2పాదాలు

ఆస్తి వ్యవహారాలు క్రయవిక్రయాలు అనుకూలము కాగలవు. ఉద్యోగప్రయత్నాలలో పరీక్ష ఇంటర్వ్యూ అవకాశాలు దొరకగలవు. శుభకార్య ప్రయత్నాలు, కోర్టు కేసులు వాయిదాపడవచ్చును. వ్యాపార వర్గాలకు పోటీ వలన అవకాశాలు చేజారిపోవచ్చును. వృత్తిపరంగా వ్యాపకం పెరిగి విశ్రాంతి ఉండదు. ఈ వారం అదనపు ఖర్చులు ఎక్కువై ఇబ్బందిపడతారు.

## మిథునం



మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఖర్చులెక్కువైనా ఆదాయం కూడా పెరుగుతుంది. కొన్ని పనులు అప్రయత్నంగా అనుకూలంగాగలవు. ఉద్యోగులకు పనిభారం ఉండినా అనుకున్న లక్ష్యములను అధిగమిస్తారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపంలో పెట్టదగిన సమయమిది. వృత్తి వ్యాపార పరిశ్రమలందు ఆటంకాలనెదుర్కొని ఆర్థికంగా ముందుకు సాగుతారు. దైవకార్యములలో పాల్గొనడం జరుగుతుంది.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

శుభకార్య ప్రయత్నాలలో, నిర్మాణాలు చేపట్టడం కొరకు ప్రయత్నాలు చేస్తారు. రావలసిన బాకీలు కొంత వసూలుకావడం, కోర్టు కేసులందు అనుకూలత ఉంటుంది. విలువైన వస్తువులు, డబ్బు విషయంలో జాగ్రత్త అవసరం. చేపట్టిన పనులందు అనుకూలత ఉంది. క్రొత్త వ్యాపారాలు, కాంట్రాక్టులు, వ్యాపార ప్రాజెక్టులకు కావల సిన పనుల ప్రయత్నాలు జరుపుతారు.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఆదాయంకంటే కొద్దిగా ఖర్చులే ఎక్కువగా ఉండటం వల్ల కొన్ని అవసరాలను వాయిదా వేసుకోవడం మంచిది. వృత్తివ్యాపారాలలో కొన్ని ఆర్థిక అవకాశాలు చేజారిపోవచ్చును. చిన్న పరిశ్రమలు, చిరువ్యాపారులకు స్వల్పంగా ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగులకు సహచరుల, అధికారుల సహకారం బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నాలలో చిన్న అవకాశాలు దొరుకుతాయి.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వ్యాపారులకు ఆర్థిక అవకాశాలు అలస్యమైనాగలవు. మరియు ఆశించినరాబడి ఉండదు. అవసరాలకు మూలధనంతో పనిపడవచ్చును లేక ఋణాలు చేయవలసి రావచ్చును. స్త్రీలకు ఆరోగ్యం, ఆకస్మిక ప్రయాణాలుండగలవు. వాహనాలు యంత్రాల పనులందు జాగ్రత్త అవసరం. వృత్తిపరంగా వ్యాపకం పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలలో ఇబ్బందులు ఎదుర్కొనవలసిరావచ్చును.



బ్రహ్మశ్రీ వ్యయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది 04.05.2012 నుండి
తేది. 10.05.2012 వరకు.

ఈ వారము మేషంలో రవిబుధగురువులు, వృషభంలో కేతుశుక్రులు, సింహంలో కుజుడు, తులలో శని వృశ్చికంలో రాహువు, కన్యతుల వృశ్చికధనుఃరాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము:

గురుమౌఢ్యమి జరుగుచున్నది.

తేది 4 శుక్రవారము డొల్లుకర్తరి ప్రారంభము.

తేది 5 శనివారము నృసింహజయంతి.

తేది 6 ఆదివారము మహావైశాఖి.

### వైశాఖ శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 04 | శుక్ర | త్రయోదశి | ప.గం.2.34ని. |
| తేది. 05 | శని | చతుర్దశి | ప.గం.12.17ని. |
| తేది. 06 | ఆది | పూర్ణిమ | ఉ.గం.9.51ని. |

### వైశాఖ బహుళపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 07 | సోమ | పాడ్యమి | ఉ.గం.7.19ని. |
| | | విదియ | విదియ | రా.గం.4.52ని. |
| తేది. 08 | మంగళ | తదియ | రా.గం.2.38ని. |
| తేది. 09 | బుధ | చతుర్థి | రా.గం.12.38ని. |
| తేది. 10 | గురు | పంచమి | రా.గం.11.10ని. |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

కుటుంబంలోను, బంధువర్గంలోను అనారోగ్య బాధితులుంటారు. రావలసిన బాకీలు విషయంలో పోటీలు, చేపట్టిన పనులు నిదానంగా మరియు అనుకూలంగా జరగడం ఉంటుంది. వ్యాపారులు, ఉద్యోగులపై ప్రభుత్వ చర్యలుండవచ్చును. మంచి వ్యాపారావకాశాలు, పైవారి అనుమతులు చేజారిపోవచ్చును. ఈ రాశి వారికి ఆదాయం ఖర్చులు సరిపోతుంటాయి.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

షేర్లు పెట్టుబడులందు లాభాల విషయంలో అసంతృప్తి ఉంటుంది. శుభకార్యాలు ఖర్చులుంటాయి. దూరప్రయాణాలుంటాయి. అదనపు రాబడి కోసం బాగా కృషిచేస్తారు. వృత్తివ్యాపారాలలో ఆదాయం సంతృప్తిగా ఉంటుంది. అనుకున్న పనులను పట్టుదలగా సాగించి సఫలీకృతులు కాగలరు. ఉద్యోగప్రయత్నాలు అనుకూలించగలవు. ఉద్యోగులకు అధికారులతో సంబంధాలు బలపడగలవు.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

రావలసిన బాకీలు కొంత పొందడం, ఆస్తి వ్యవహారాలు, కోర్టు వ్యవహారాలు అనుకూలంకావడం ఉంటుంది. ఉద్యోగులకు అధికారుల మద్దతు, ఉద్యోగ మార్పులు, స్థానమార్పులుంటాయి. ఈ రాశివారికి ఆదాయం వృద్ధికావడం, వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఉండి, తీరిక దొరకని కష్టం ఉంటుంది. ఆర్థికంగా ఆటంకాలు తొలగి నిలద్రొక్కుకుంటారు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

అనుకున్న పనులను పట్టుదలగా నెరవేర్చుకుంటారు. పారిశ్రామికవేత్తలకు కాంట్రాక్టులు, వ్యాపారులకు అధికారుల నుండి ఒత్తిడి పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తారు. ఆదాయము పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాలలో పట్టింపులకు పోకుండా సర్దుబాటు చేసుకోవాలి. స్త్రీలు లావాదేవీలందు సఫలం పొందుతారు.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు

క్రొత్త ఆర్థికావకాశాలు, కాంట్రాక్టులు, వ్యాపార భాగస్వామ్యాలు పొందే అవకాశం ఉన్నది. సేవా కార్యక్రమాలు, దైవకార్యక్రమాలలో పాల్గొంటారు. మీ బిడ్డల ఆరోగ్య, విద్య విషయములందు శ్రద్ధచూపుతారు. గుడ్డిగా ఇతరుల సలహాలు పాటించకండి. ఇబ్బందిపడే అవకాశం ఉన్నది. కుటుంబ ఆర్థిక సమస్యలు పరిష్కారానికి రాగలవు. వృత్తి వ్యాపారాలలో ఆదాయము సంతృప్తికరము.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

షేర్లు పెట్టుబడుల మీద లాభాలుంటాయి. ఆప్తులను, అధికారులను కలుసుకొంటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలించడానికి మరికొంత సమయం పట్టవచ్చును. బిడ్డల విద్యా, ఆరోగ్య విషయాలందు శ్రద్ధ చూపుతారు. ఉద్యోగ నిర్వహణలో విశ్రాంతి లేకపోవడం, పనిభారం, అధికారుల సహకారం బాగుంటుంది. వ్యాపారవృద్ధి మంచి కృషి చేసినా ఆదాయం పెరగక ఇబ్బందులుపడతారు.

# 'ఉప' జాతర

(ముందిపేజి తరువాయి)

స్థానానికి ఉపఎన్నికలు జరుగనుండగా, కాంగ్రెస్, తెలుగుదేశం, వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను రంగంలోకి దించాయి. వైయస్సార్ కాంగ్రెస్ తరఫున గతంలో రాజీనామాచేసిన వాళ్లనే రంగంలోకి దించారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఉపఎన్నికలలో నిలబెట్టడానికి అభ్యర్థుల కోసం ఎనాతంటాలు పడ్డాయి. తెలుగుదేశమున్నా కొంత నయం. 18 స్థానాలలో పోటీకి కొందరన్నా ముందుకొచ్చారు. కాంగ్రెస్ పరిస్థితి అయితే మరీ దారుణం. ఏ నాయకుడిని పట్టుకుని పోటీ చేయమని అడిగినా నాకొద్దంటే నా కొద్దంటూ తప్పించుకున్నారు. ఈ ఎన్నికలలో పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయం. తమను జాతరలో పోతుల మాదిరిగా చేస్తారనే ఉద్దేశ్యంతోనే నాయకులు పోటీకి వెనకడుగు వేసారు. ఒకవేళ ధైర్యంచేసి ముందుకొచ్చినా, రెండేళ్ల పదవీకాలానికి ఇప్పుడు ఇంత ఖర్చు దండగనే ఉద్దేశ్యంతో వెనకడుగు వేస్తున్నారు.

అయితే ఈ ఉపఎన్నికలలో ధన ప్రవాహం మాత్రం తీవ్రంగానే వుండబోతుంది. ఈమేరకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఎన్నికల కమీషన్ ఎన్ని గీతలు గీసినా, ఎంతగా నిబంధనలు విధించినా ఓటరుకు వేరే డబ్బు చేరుతూనే వుంటుంది. ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ ఎంతవేగంగా తగ్గిపోతుందో ఓటు విలువ అంతకంటే వేగంగా పెరుగుతుంటుంది.

# డంపింగ్‌యార్డ్‌కు స్థలం సేకరించాలి

*- పొదలకూరు గ్రామ అభ్యుదయకమిటీ*

గ్రామ అభ్యుదయ కమిటీల ఎంపిక వల్ల గ్రామాలలో కొన్ని సమస్యలు పరిష్కారమౌతున్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు కమిటీని ఎన్నుకుంటున్నారు. ఇలాంటి కమిటీ మండల కేంద్రమైన పొదలకూరులో పనిచేస్తుంది. ఏప్రియల్ 29వ తేదీన కమిటీ నూతన కార్యవర్గాన్ని అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు రోడ్లు మరియు భవనాలశాఖ అతిథిగృహంలో జరిగింది. పాతకమిటీ ఆయా నిర్వహించిన కార్యక్రమాల నివేదికను సభ్యులకు చదివి వినిపించిన అనంతరం సభ్యులు నూతన కమిటీని ఎంపిక చేసుకున్నారు. అధ్యక్షునిగా సన్నికంటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా లక్కాకుల ఆనందరావు, మారు వెంకట రామిరెడ్డి, కార్యదర్శిగా నెలబల్లి రామచంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఆరుగుంట జనార్ధనరెడ్డి, తుమ్మల ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా కొండూరు సుధాకర రాజు, కోశాధికారిగా తుమ్మల శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా ముగ్గురు ఎంపికయ్యారు. చీమకుర్తి క్రిష్ణయ్య, కోనం బ్రహ్మయ్య, ఆయారు వెంకటసుబ్బయ్యలు. నూతనకమిటీ కొన్ని పనులకు ఎంపికైన దినాన్నే శ్రీకారం చుట్టింది. గ్రామంలోని చెత్త తరలింపుకై చిట్టేపల్లి తిప్పవద్ద 25ఎకరాలు కేటాయించేందుకు మండల తహశీల్దారును కోరాలని నిశ్చయించింది. అలాగే మంచినీళ్ల ట్యాంక్ శుభ్రపరిచేందుకు సిద్ధిన ఏర్పాటు, కమిటీ భవన నిర్మాణానికై స్థలం కేటాయింపు, అందులోనే పోస్టాఫీసు భవననిర్మాణం జరపాలని తీర్మానించింది. క్రతువులు నిర్వహించుకునేందుకు ఖాళీస్థలం సేకరించాలని, ప్రజాప్రతినిధుల తోడ్పాటుతో ప్రస్తుతానికి ఈ కార్యక్రమాలు జరపాలని నిర్ణయించారు. కార్యక్రమంలో టీకోటి లక్ష్మీనారాయణ, అనిశెట్టి సుబ్బారావు, నాగిశెట్టి దామోదరం, సిహెచ్. పెంచలయ్య, కోవూరు వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.




## వధువు కావలెను — పెళ్ళి సంబంధాలు — వరుడు కావలెను



**వధువు కావలెను**

1. 1983 డిసెంబరు 9 జననం. ఎత్తు 6'1". చదువు బి.టెక్(ఇ.సి.ఇ), యం.యస్(అమెరికా), ఉద్యోగం న్యూయార్క్‌లో, ప్రస్తుతం 4నెలల నుండి హైదరాబాద్. ఆస్తి విలువ 1కోటి. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం.
2. 1984 ఏప్రిల్ 25 జననం. ఎత్తు 5'11". చదువు బి.ఇ(ఇ.సి.ఇ), పి.జి.ఎ.బి. యం.బి.ఎ(యూనివర్శిటీ ఆఫ్ వేల్స్) లండన్. ఉద్యోగం హైదరాబాద్. జీతం నెలకు 50,000/-. ఆస్తిపాటు 3కోట్లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
3. 1982 డిసెంబరు 17 జననం. ఎత్తు 5'7". చదువు బి.టెక్, యం.టెక్(జె.యన్.టి.యూ), యం.యస్(లండన్). ఉద్యోగం(గామ్‌కామ్) లండన్. మధ్యతరగతి రైతు రెడ్డి కుటుంబం. ఆస్తిపాటు 1కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా.
4. 1980 ఆగష్టు 8 జననం. ఎత్తు 5'8". చదువు బి.టెక్, యం.యస్(అమెరికా). ఉద్యోగం ఇ.డి.యం.సి(అరిజోన్), అమెరికా. జీతం నెలకు 8వేల డాలర్లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తిపాటు 10కోట్లు. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
5. 1981 మార్చి 16 జననం. ఎత్తు 5' 10 1/2". చదువు యం.బి.ఎ. యల్.యల్.బి. ఉద్యోగం ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్ మరియు లెక్చరర్, తిరుపతి. స్వస్థలం కర్నూలుజిల్లా. ప్రస్తుతనివాసం తిరుపతి. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తిపాటు 80లక్షలు.

**వరుడు కావలెను**

1. 1983 డిసెంబరు 29 జననం. ఎత్తు 5'3". చదువు బి.పి.టి. పి.జి. పి.జి.సి(ఎమర్జెన్సీ మెడిసిన్). ఉద్యోగం స్వంత ఆసుపత్రి. ఆస్తిపాటు 4కోట్లు. ఉన్నతమైన రెడ్డి డాక్టర్ల కుటుంబం. స్వస్థలం గుంటూరుజిల్లా, నెలకు ఆదాయం లక్షరూపాయలు.
2. 1985 అక్టోబరు 26 జననం. చదువు యం.ఏ. ఎత్తు 5'4". స్వస్థలం నెల్లూరుజిల్లా. ఆస్తిపాటు 5కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం.
3. 1987 సెప్టెంబరు 2 జననం. ఎత్తు 5'4". చదువు బి.ఇ(ఐ.టి), యం.యస్.సి(మాథ్స్), బిట్స్‌పిలాని(గోవా). ఉద్యోగం గ్లోనిక్స్ ఇండియాప్రైవేట్‌లిమిటెడ్, హైదరాబాద్. ఆస్తివిలువ 3కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
4. 1988 డిసెంబరు 14 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్(జెయన్‌టియు) హైదరాబాద్. ఉద్యోగం టి.సి.యస్. హైదరాబాద్. జీతంనెలకు 30,000/-. ఉన్నతమైన రెడ్డివ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 3కోట్లు. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
5. 1988 మే నెల 9 జననం. ఎత్తు 5'4". చదువు బి.ఇ(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఐబియం ఇండియా ప్రైవేటు లిమిటెడ్. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం, స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుతనివాసం బెంగుళూరు. ఆస్తిపాటు 2కోట్లు.

నివాసము: కొండూరు నారాయణరెడ్డి, 25-9-413, పొగతోటలైన్, రంగనాయకులపేట నెల్లూరు-4. 98480 34522, 94406 39460. లాయర్ తెలుగు వారపత్రిక ... వెంకటేశ్వరపురం, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



## కదంబం

### కవ్వం

- మంత్రి కృష్ణమోహన్
మార్కాపురం, 94410 28186.

"ఎవరు అలకిస్తున్నారు నీ కవిత్వాన్ని?
నిత్యం దుఃఖపుకోణాలు స్పృశిస్తావు
నిరంతరం జీవన వేదాంతాలు జపిస్తావు
చీకటి కన్నీళ్ల ధారలుగా వర్షిస్తావు
బాధామయ అంతర్లోకాలు వర్ణిస్తావు
వర్ణిస్తావు
ఆర్తగానాలు చేస్తావు
స్థిరంగా కూర్చోనివ్వు - మంచోనివ్వు-
ఊరకే అనుమానాల రొదపెడతావు
ఏం ఉద్ధరిస్తావు గనక లోకాన్ని?"
ఎప్పుడో అప్పుడు
గాయపడ్తుంది కవి హృదయం.

"అందరూ అక్షర ప్రేమికులు కాలేరు కదా
నీ కలలు ఊహలు - నీ లోలోపలి ఊటలు కదా
విందులు వినోదాలు విలాసాలు
సంపాదనలు హోదాలు డాంబికాలు
ఇవే, ఇవే జీవన సారాంశాలని భ్రమసే
అంగ్ల చదువుల కొత్త బంగారు లోకాలకి
ఎలా రుచిస్తుంది చెప్పవయ్యా
నీ పిచ్చుగొట్టు కవిత్వం?"
మొత్తుకొని మొరాయిస్తుంది మెంటల్.
నిర్ణిద్రంగా
దీర్ఘాలోచనాలోచనాల్లో
నీరౌతుంది కాలం, కాయం.

ఇవాళ
నా వస్తువు మారాలా?
రూపం మారాలా? సారం మారాలా?

అర్థనగ్నదేహాల
సొంపుసొంపుల్లో సోగిలపడ్డ
ఈ నవమేథోయువతరం
కవిత్వం కొంగుపట్టుకు తిరిగేట్టు చేసే
ధన్యకార్యం
ఏదైనా వుందా?
ఉంటే అది ఎలాగ? ఎలాగ?

## గూడూరు డివిజన్ వార్తలు



# తప్పని గ్యాస్ కష్టాలు

## అయోమయంలో వినియోగదారులు

గూడూరులో వంటగ్యాస్ కృత్రిమ కొరతతో గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ముఖ్యంగా ఒక గ్యాస్ ఏజెన్సీ వినియోగదారుల అవస్థలు వర్ణనాతీతంగా వున్నాయి. ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ చేసుకున్నా నెలరోజులకు కూడా డోర్ డెలివరీ ఇవ్వడంలేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు మాత్రం ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకొన్న వారికి గ్యాస్ లోడ్ వచ్చిన వెంటనే క్రమపద్ధతిలో గ్యాస్‌ను డోర్ డెలివరీ చేయాలని ఆదేశించి వున్నారు. అయినా ఇక్కడి సిబ్బంది బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గ్యాస్ సక్రమంగా సరఫరా చేయాలంటూ ఇటీవల గ్యాస్ వినియోగదారులఫోరం, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీల ఆధ్వర్యంలో భారీఎత్తున ఆందోళన నిర్వహించిన సంగతి విదితమే. అయినా గ్యాస్ సరఫరాలో ఎటువంటి మార్పు రాకపోవడంతో గ్యాస్‌కోసం గోడౌన్ వద్ద ప్రజలు సిలిండర్లతో బారులు తీరుతున్నారు. గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లు పక్కదారి పట్టి టిఫిన్, టీ అంగళ్ల వద్ద బ్లాకులో దర్శనమిస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ సబ్‌కలెక్టర్ స్వయంగా టిఫిన్ దుకాణాలపై దాడులు నిర్వహించి గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను వాణిజ్య పరంగా వినియోగిస్తుండటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్లు తీసుకొన్న 21రోజుల తరువాత ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకొంటే నేరుగా వరుస క్రమంలో మీ ఇంటికి వచ్చి కంపెనీ ధరకు మీకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తామని చెబుతున్న ఏజెన్సీ నిర్వాహకులు బుకింగ్ చేసుకొన్న నెలరోజులకు కూడా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ఈ విషయంలో సివిల్ సప్లై అధికారులు జోక్యం చేసుకొని నిబంధనల ప్రకారం గూడూరులో గ్యాస్ సక్రమంగా సరఫరా అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# వివేకాచే టీఎస్ఆర్‌కు ట్రైనింగ్

## గల్పిక

అది ప్రాంతీయవాదానికి బలైపోయిన భాగ్యనగరం. ఆ మహానగరంలో డాక్టర్ టిక్కవరపు సుబ్బరామిరెడ్డి నివాసగృహం. అప్పుడే తెల్లవారుతుంది. సూర్యభగవాన్ అనే ట్యాబ్లెట్ మీద రాకెట్‌లా దూసుకు వచ్చేస్తున్నాడు. అంత కంటే వేగంగా ఆయన వెచ్చటికిరణాలు సుబ్బరామిరెడ్డి ముఖాన్ని తాకాయి. ఓం నమః శ్శివాయ అనుకుంటూ ఆయన నిద్రలేచాడు. అంతలోనే ఆయన ఫోన్ మోగింది. వెంటనే ఆన్ చేసాడు. అవతల ఢిల్లీ నుండి అహ్మద్ పటేల్... మేడం గారు మిమ్మల్ని అర్జెంట్‌గా రమ్మంటున్నారు. వెంటనే బయల్దేరండి. అని చెప్పాడు. సుబ్బరామిరెడ్డి పళ్లు కూడా తోమకుండానే, మేడమ్‌కు నాతో ఏంత అర్జెంట్ వచ్చిందోనని ఢిల్లీకి బయల్దేరాడు.

*****

అది ఢిల్లీలోని టెన్‌జనపథ్. సోనియా గాంధీతో పాటు అహ్మద్‌పటేల్, గులాంనబీ ఆజాద్, వాయలార్ రవి, అంబికాసోని కూర్చుని వుండగా వారికెదురుగా సుబ్బరామిరెడ్డి వున్నాడు. అప్పుడే వి. హెచ్. హనుమంతరావు అందరికీ కాఫీలు తెచ్చివ్వడంతో అందరూ ఆ పని ముగించారు. వెంటనే సోనియా వుండి... గోవర్థన్‌జీ తాంబూలం తీసుకురా అంటూ కేకేసింది. వెంటనే పాల్వాయి గోవర్థన్‌రెడ్డి ఒక పళ్లెంలో తమలపాకులు, వక్కలు, సున్నం తెచ్చి సుబ్బరామిరెడ్డి ముందు పెట్టాడు. అది చూసి ఆయన... అప్పు నాకు ఇంత పెద్దపెద్ద తాంబూలం వేసుకునే అలవాటు లేదు మేడమ్... ఎప్పుడన్నా వేసుకుంటే స్వీట్‌కిళ్లీనే అని అన్నాడు. అందుకు ఆజాద్ వుండి... ఈ తాంబూలం మీరు వేసుకోవడానికి కాదు, ఒక శుభకార్యానికి అని చెప్పాడు. ఆ మాట వినగానే సుబ్బరామిరెడ్డి... అయ్యో... మా పిల్లలకు పెళ్లిళ్లు అయిపోయాయి. పెళ్లి కావాల్సిన వాళ్లెవరూ లేరు... అని అన్నాడు. అప్పుడు అహ్మద్‌పటేల్... పొద్దున తెల్లవారినప్పటి నుండి సినిమావాళ్లతో స్నేహం చేస్తుంటారు... మీకు ఆ మాత్రం సినిమా నాలెడ్జ్ లేదా? జూనియర్ ఎన్టీఆర్ 'దమ్ము' సినిమా చూడలేదా? ఆ సినిమాలో ఆ తాంబూలం తీసుకునే సన్నివేశం వుంది. తాంబూలం తీసుకోకుండా ఎంత దమ్ముందా? లేదా చూద్దామా? అని అడుగు అన్నాడు. ఆ మాటలకు సుబ్బరామిరెడ్డి గుండెల్లో రాయి పడ్డట్టయింది. అయ్యో... నేను నీకన్నా పొలిటికల్... ఇంట్లో ఎప్పుడన్నా ఆఫీస్‌ముందు కొచ్చినారికి తప్పితే ఇంకెప్పుడూ నాకు కూడా పట్టుకోను. అలాంటి నేను ఏకరిస్తూ ఎంత దమ్ము? అని ఆశ్చర్యంగా అడిగాడు. అప్పుడు సోనియా వుండి... సుబ్బరామ్‌జీ... ఈ తాంబూలం ఎంచుకోవడానికో, నమలడానికో కాదు... గెలవడానికి లేదా ఓడిపోవడానికి! ఇది నెల్లూరు లోకసభ తాంబూలం. ఈ తాంబూలాన్ని అందుకోవడానికి నెల్లూరు జిల్లాలో దమ్మున్న నాయకుడెవడూ లేరు. పార్టీ వర్గాలన్నీ తోచింది చేద్దాంలేదనిపించింది. నెల్లూరు నుండి పోటీచేయగల దమ్ము మీకే వుందని. కాబట్టి ఈ తాంబూలం మీరే అందుకోవాలి. నాటి పాతికేళ్ల ఈ కాంగ్రెస్ ప్రతిష్టను మీరే కాపాడాలి అని రెండు చేతులు జోడించి కన్నీళ్లతో ప్రార్థించింది. ఆమె అంతగా అడిగేసరికి సుబ్బరామిరెడ్డి కాదనలేకపోయాడు. వెంటనే ఆ తాంబూలం అందుకున్నాడు. తర్వాత ఆయనే వుండి... మేడమ్... నాది నెల్లూరే అయినా అక్కడ రాజకీయాలు నాకు పూర్తిగా కొత్త. నాకు అక్కడ తోడుండేందుకు ఎవరున్నారు అని ప్రశ్నించాడు. అందుకామె... నీకు ఆ దిగులు అక్కర్లేదు. రాజకీయాల్లో తిమ్మిని బమ్మిని చేయగల అసాధ్యుడు, మాటలతో మంత్రపోతలను పెళ్లిగల అవసరసాధ్యుడు, అజేయుడు, అద్భుత వీరుడు అయిన ఓ వ్యక్తి నీకు అన్ని విధాలా అండగా వుంటాడని చెప్పింది. అది విన్న సుబ్బరామిరెడ్డి... ఆ అద్భుత వీరుడు కొత్తగా రాజ్యసభ సభ్యత్వం పొందిన నటుడు, తన పార్టీని మూసేసి కాంగ్రెస్‌లో చేరిన మెగాస్టార్ చిరంజీవి వుంటాడని పొందింపు కుంటూ... ఆ అద్భుత వీరుడెవరు మేడమ్ అని ఉత్సాహాన్ని ఆపుకోలేక అడిగాడు. అప్పుడామె... ఇంకెవరూ అరవైమూడులో నా ఇరవైమూడులా కనిపించే స్టైల్ ఆఫ్ సింహపురి ఆనం వివేకానందరెడ్డి అని చెప్పింది. ఆ మాటతో సుబ్బరామిరెడ్డిలోని ఉత్సాహమంతా పాలపొంగులా చల్లారిపోయింది. తాంబూలం తీసుకున్నాను కాబట్టి ఇక తప్పదనుకుంటూ నెల్లూరు బయలుదేరాడు.

*****

అది కేఆర్ 20-420 మున్సిపల్ కార్పొరేషన్ ముదురుదోమలకు ప్రసిద్ధిగాంచిన నెల్లూరు నగరం. అందులో ఏసీ సెంటర్‌లోని ఆనం కాంగ్రెస్ కార్యాలయం. సుబ్బరామిరెడ్డి టైర్లదగొట్టి ఆఫీసులో కూర్చున్నాడు. వివేకా ఎక్కడున్నాడని ఎమ్మెల్యే పి.ఏను అడిగాడు. సార్ ఇప్పుడే లేచారు. స్నానంచేసి పౌడర్ పూసుకుని సెంట్‌కొట్టుకుని గంటలో వచ్చేస్తారు... కొంచెం వెయిట్‌చేయండి అని చెప్పి వెళ్లాడు. సుబ్బరామిరెడ్డి ఒక్కడు నిముషం ఆలోచనలోకి వెళ్లాడు. అదే వైజాగ్‌లో తన కోసం అధికారులు, నాయకులు, ఆనం గంటలతరబడి వేచిచూసే దృశ్యాలు ఆయన కళ్లముందు కదలాడాయి. తాంబూలం తీసుకున్నాక తప్పుతుందా అనుకుంటూ... దోమలచేత కరిపించుకుంటూ అక్కడే కూర్చున్నాడు. ఓ గంట తర్వాత సిగరెట్ దమ్ము కొడుతూ వివేకా అక్కడకు వచ్చాడు. సుబ్బరామిరెడ్డిని చూడగానే... మీరేంటన్నా ఇక్కడ కూర్చుని నా కోసం వెయిట్‌చేయడం, నేను వస్తున్నానని ఒక్క ఫోన్ కొట్టివుంటే మీ కోసం నేనే ఓ అరగంట ముందొచ్చి వెయిట్ చేసేవాడిని కదా అని అన్నాడు. దానికి సుబ్బరామిరెడ్డి... ఏ రోజు ఎలా వుంటుందో చెప్పలేం కదా వివేకా... అందుకే నేను వెయిట్ చేస్తున్నాను. నెల్లూరుజిల్లా రాజకీయాలు మీకు కొట్టినపిండి అట కదా. సోనియామేడమ్ మిమ్మల్ని పొగిడేస్తున్నారు... అని చెప్పాడు. ఈరోజు నుండే మనం ప్రచారం మొదలుపెడుతున్నాం. ఓటర్లను ఎలా ఆకట్టుకోవాలో నువ్వు నాకు నేర్పుకోండి... అని చెప్పి నగరంలోకి ఆయనను తీసుకుని బయలుదేరాడు. సన్ రైజ్ సెంటర్‌లో రిక్షా తొక్కుతున్న బీడీ తాగుతుండే వివేకా అతని నోట్లో బీడీని లాక్కున్నాడు. రెండు దమ్ములు లాగిలి... సుబ్బరామిరెడ్డికిచ్చి... రెండు దమ్ములు లాగమన్నాడు. ఆయన అదిరిపడి... నాకు సిగరెట్ లాగే అలవాటు లేదు వివేకా అని చెప్పాడు. దానికాయన... నాకు మాత్రం అదేమన్నా ఏంటి... వాడికోసం బీడీ మనం లాగితే వాడి ఓటు మనకు పడ్డట్టే... అని చెప్పాడు. తర్వాత రామలింగాపురం సెంటర్‌కు పోయారు. అక్కడ ఓ ముసలామెను వివేకా కౌగిలించుకుని ఏం... సుబ్బమ్మా బాగున్నావా అని ఆప్యాయంగా పలకరించాడు. ఆమె తన్మయత్వంతో బాగున్నాను నాయనా. నువ్వు పదికాలాలపాటు చల్లగా వుండాలని దీవించింది. అది చూసి సుబ్బరామిరెడ్డి ఆ పక్కనే వెళ్తున్న ఓ ముసలామెను కౌగిలించుకోబోయాడు. ఆమె విదిలించుకుంటూ వెళ్లింది. అప్పుడూ వివేకా... సుబ్బరామన్న నెల్లూరులో అన్నీ నేను చెప్పినట్టు చెయ్. ఇంకెవరికీ సెంటిమెంట్... ఇంఖా పారనాభాపురం గొడ్డులో వెళ్లారు. అక్కడ రోడ్డు వేయటం కోసం 700ఇళ్లను కూలగొట్టారు. ఆ కుటుంబాల వాళ్లంతా వివేకాను పట్టుకుని ఏడవసాగారు. వివేకా వారిని ఓదారుస్తూ... మీకెంత కష్టం వచ్చిందమ్మా... అయినా మీకేం ఇబ్బంది లేదు. మన సుబ్బరామన్న వచ్చాడు. అందరికీ కొత్త ఇళ్లు కట్టిస్తాడు అని వాగ్దానం చేశాడు. ఆ మాటకు సుబ్బరామిరెడ్డి నోరెళ్లబెట్టాడు. అక్కడనుండి బయల్దేరాక సుబ్బరామిరెడ్డి వుండి... ఆ ఇళ్లన్నీ కూలగొట్టించింది వివేకా మీరే కదా అడిగాడు. దానికాయన... మనమే అని చెప్పాడు. సుబ్బరామిరెడ్డి ఆశ్చర్యంతో... మీరే కూలగొట్టి, మీరే కన్నీళ్లు కార్చి, మళ్లీ మీరే ఇళ్లు కట్టిస్తామని వాగ్దానం చేయడమేంటి? అర్థమయ్యేట్టు చెప్పండి. అందుకు వివేకా... అదే మా రాజకీయం. సమస్యను మేమే సృష్టిస్తాం... ఆ సమస్యను మేమే తీరుస్తాం... అందుకే మేము మంచి రాజకీయాలు చేయగలుగుతున్నాం. మీరు ఇక్కడ నుంచి గమనించండి అని చెప్పి అక్కడనుండి కదిలారు.

*****

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

## - మున్సిపల్ కమీషనర్

గూడూరు పట్టణంలోని పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నామని, ఇందుకోసం ప్రతిరోజు ఉదయాన్నే పలువార్డుల పర్యటన చేసి అక్కడ పారిశుద్ధ్య పరిస్థితిని స్వయంగా గమనిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ కె.సి.సుశీలమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆమె పట్టణంలోని పలు మురికివాడలను సందర్శించారు. తమ సిబ్బంది క్రమం తప్పకుండా వచ్చి వీధులను శుభ్రంచేస్తున్నారా లేదా తెలుసుకున్నారు. మీ ఇళ్లలోని చెత్తను సిబ్బంది వచ్చినపుడు వారికి అందచేయాలని ఆమె స్థానికులను కోరారు. పట్టణాన్ని అందంగా ఉంచుకునేందుకు మున్సిపాలిటీ ఒక్కటే కృషిచేస్తే చాలదని స్థానికుల సహాయ సహకారాలు కూడా ఎంతో అవసరమన్నారు. పారిశుద్ధ్యం విషయంలో రాజీపడే ప్రసక్తేలేదన్నారు.

ఆమె ముందుగా సొసైటీ, వాలమానందపురం, గుమ్మళ్లపాలెం, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఏఎస్‌పి.కామేశ్వరరావుతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి ఆమె పలు సూచనలు, సలహాలు అందచేశారు.

# మహామేడే

మనకు తెలవని రోజుల్లో 'కడుపుకూటి' వ్యవస్థ ఉండేది. గ్రామాలలో కుటుంబంలో నిక్కర్లు కూడా కుట్టించలేక గోచీపెట్టి, పనికి పంపే వయసులేక పోవటంతో రెండు, మూడు పూటలకొకసారి ఇంత కలో, గంజో పోస్తూ జీవనం సాగిస్తుండే వారింటి బిడ్డోళ్లుండేవారు. కనీసం వారి కడుపుకు పూటపూట ఇంత తిండైనా దొరికితే చాలనుకునే పరిస్థితులుండేవి. పట్టణాలలో మహారాజుల ఇంట తమ పిల్లలను 'కడుపుకూటి' కోసం పంపేవాళ్లు. సంవత్సరం రోజుల పాటు ఆ బిడ్డ తిరిగి ఇంటికి వెళ్ళాడు. ఇంటిల్లిపాదికీ పనులుచేయాలి. నిక్కరు బనీను వేసుకొని ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల దాకా రకరకాల పనులు చేస్తూనే వుండాలి. పట్టణాల్లో అయితే అయినింటి వారి వంటింట్లో అంతో ఇంతో మిగిలిన రుచికరమైన భోజనం దొరుకుతుంది. గ్రామాలలో అయితే వెట్టిచాకిరీనే. ఉదయం 5 గంటల నుంచి కసువూడ్చి, పేడ ఐవిరి, అంత చద్దన్నం తిని, పశు వులను తోలుకొని మైదానానికి వెళ్తే ఇంక వాళ్లు సాయంత్రానికే తిరిగి వచ్చేది. పశువులను కట్టేసి వాటికంత గడ్డివేసి, బావి నుండి నీరు తెచ్చిపోసి, రాత్రికి ఇంటివాళ్ల పనిమనిషి విదిల్చిన అంత అన్నం తిని దొడ్లో గడ్డి పరుచుకొని పడుకోవటం. అర కడుపుకు తిండి, బనీను, నిక్కరుతో ఆ బిడ్డ జీవితం జరిగిపోవాలి. ఆడపిల్లల్ను కూడా అలాగే వదిలేవారు. తల్లిదండ్రులెప్పుడైనా బిడ్డల్ని చూసుకోవాలని వస్తే వారికి తగ్గ పనులు వారూ చేయాల్సిందే. సంవత్స రానికి అయినవారికి ఏదైన బుద్ధిపుడ్తే అంటిస్తారు. లేకుంటేలేదు. పూర్తిగా కడుపునిండకపోయినా, అంతటితోనే సరిపెట్టుకునే 'కడుపుకూటి' వ్యవస్థ అది. కమ్యూనిజం, సోషలిజం తదితరాలు కార్మికులను కష్టనష్టాల నుంచి దూరం చేసేందుకు ఉద్భవించాయి. ఎందరో మేధావులు ఈ ఇజాలకు తమ ఊపిరు లూదారు. ఊపిరిలు వదిలారు. ప్రపంచ కార్మికు లంతా ఏకం కావాలనే నినాదం పుట్టింది కమ్యూ నిస్టు దేశాలలోకాదు 1986 మే ఒకటవ తేదీన క్యాపిటలిస్టు దేశమైన అమెరికాలోని చికాగో నగరంలో. ప్రస్తుతం ప్రపంచమంతా మేడేని లాంఛనంగా జరుపుకుంటుంది. కొన్ని దేశాలలో మేడేని సెలవు దినంగా కూడా ప్రకటించి వున్నారు.


126 సంవత్సరాల చరిత్రగల మేడే ఎన్నో ఒడి దుడుకులను చూసింది. ఎన్నో ఫ్యూడల్ ప్రభుత్వాల పతనం. మరెన్నో మార్పులు. కమ్యూనిస్టు ఉద్యమాలలో రకరకాల బేధాభిప్రాయాలు, తత్త్వవేత్తల విశ్లేషణలు. కమ్యూనిస్టు దేశాలలో పరిణామక్రమంలో జరుగుతున్న మార్పులు. మరుగైపోయిన సిద్ధాంతాలు. ఎర్రెర్రని జెండాలమాటున మసిబారిన బ్రతుకులు. కార్మికుల చట్టాలు మనదేశంతో పాటు ప్రపంచ దేశాలన్నింటిలో శాసనాల రూపంలో వున్నాయి. కానీ వాటి ఫలితాలు చాలా తక్కువ శాతం అమలవుతున్నాయనేది వాస్తవం. తరాలు మారాయి. కమ్యూనిజంపై అవగాహన మారింది. కమ్యూనిజం మారింది. అక్కడక్కడా దాని ఛాయలు మాత్రమే మిగిలున్నాయి. ఒక్క క్యూబా దేశంలో మాత్రమే కమ్యూనిజం కొంతవరకు బ్రతి కుందని చెప్పుకోవచ్చు. మిగిలిన దేశాలలో మృత ప్రాయం అయింది. ప్రపంచ కార్మికులారా? ఏకం కండి నినాదాన్ని నేడు కమ్యూనిస్టు పార్టీలేకాదు అన్ని పార్టీలు వినదిస్తున్నాయి. మేడే అంటే రకరకాల కమ్యూనిస్టులు, విడివిడిగా ఎర్రజెండాలు అలంక రించుకొనే పండుగగా మారింది. 'కడుపుకూటి' వ్యవస్థ తన దిశను మార్చుకొని బంగారుబాల్యం కోటీశ్వరుల లోగిళ్లలో కుదువకు కుదిరిపోయింది. 8 గంటల పనిగంటలు హుళక్కిగా మారాయి. ప్రపంచీకరణ వ్యవస్థకు 24 పనిగంటలూ సరిపోవటంలేదు. కార్మిక మానవుడికి కడుపునిండే పరిస్థితిలేదు. మేడే మాత్రం ప్రతిసంవత్సరం ఘనంగా జరుగుతుంది. జరుగుతూనే ఉంటుంది.

# నరసింహన్!

(మొదటిపేజీ తరువాయి)

ఉపఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర పరిస్థితులను ఎప్పటి కప్పుడు శ్రీమతి మేడమ్‌కు చేరవేసే క్రమంలో ఈయన సేవలను ఆమె వినియోగించుకోనుంది.

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీలో కుమ్ములాటలు తారా స్థాయికి చేరాయి. పార్టీని, ప్రభుత్వాన్నీ సరిగా కాదు కదా? ఒక మోస్తారుగా కూడా నడపలేని అసమర్థ ముఖ్యమంత్రిగా నల్లారిని సోనియా ముందు నిరూ పించేశారు, స్వంత పార్టీ లోని ప్రత్యర్థి వర్గాలు. కనీసం ఆంధ్రప్రదేశ్ నన్నా తన చేతిలో నుండి జారిపోనీయకూడదని భావిస్తున్న సోనియమ్మకు, ఇక్కడి మద్యం, ఇసుక, మాఫియాలతో పాటు, సెటిల్‌మెంట్‌ల డాన్‌ల గుట్టురట్లు పూర్తి సమా



చారం అందించే వ్యక్తికావాలి. అంతేకాదు అవసరం అయితే అస్మదీయులను కూడా అణగద్రొక్కగల ప్రతిభ ఉండాలి. తెలంగాణా పంచాయితీ ఢిల్లీదాకా రాకుండా కూకటివ్రేళ్లతో త్రవ్వి పారెయ్యగలగాలి. ప్రతిపక్షపార్టీల కనురెప్పలకు తెలవకుండా కనుగుడ్లు పొడిచేయగల సమర్థుడు కావాలి. పోలీసు వ్యవస్థపై పట్టు, తనదైన పద్ధతిగల మాజీ ఇంటలిజెన్స్ అధికారి నరసింహన్ మాత్రమే ఇందుకు అర్హుడు. ఉపఎన్నికల్లో వైయస్సార్ గాలివీస్తుంది. ఎవరెన్ని అన్నా అధికార కాంగ్రెస్ ఎన్ని కలపై పట్టు కోల్పోయింది. కోటీశ్వరులు రంగంలోకి దిగినా వైయస్‌పై అభిమానంతో కాంగ్రెస్‌పార్టీ అంతు చూసేందుకు ప్రజలు తమ తమ అంచనాల్లో వున్నారు. ఉపఎన్నికల్లో వైయస్సార్సీ కనీసం 70శాతం విజయాన్ని సాధించవచ్చని రాజకీయ విశ్లేషకుల అంచనా. వాస్త వంగా ఈ ఉపఎన్నికలు 2014 సాధారణ ఎన్నికలకు రెఫరెండం అంటున్నాం. రెఫరెండం అవునోకాదో?

కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని సర్వేలు చెప్తున్నాయి. తెలంగాణాలో 'దొర'కు జెఏసీ రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణా "తెచ్చుడో, చచ్చుడో" తానే కావాలి కానీ 'కోదండం' ఎవరు? తాను నిలిపిన ఒక 'బడుగు ఆచార్యుడు' మాత్రమే. ఈ కారణంగా తెలంగాణా విషయాన్ని మరోసారి, లోక్‌సభలో తనదైనరీతిలో గొడవ చేశాడు. "మేడమ్ చూస్తున్నారు" అని చిదం బరం చెప్పినా పట్టించు కోని స్థాయికి టి.కాంగ్రెస్ నాయకులను తీసు కెళ్ళాడు. తాను, తన విష్ణవనారి విజయ శాంతితో కలిసి వెల్‌లో గొడవ చేశాడు. ఏం ప్రయోజనం లేదు, కనీసం సస్పెండ్ కూడా చేయలేదు. చేయగలిగింది లేక, గొంతెండిపోయి సభను బహిష్కరిస్తున్నామని ఇద్దరూ బయటకొచ్చారు.

తెలంగాణా విషయాన్ని ఉపఎన్నికల తర్వాత సాధారణ ఎన్నికల మధ్యకాలంలో ఉవ్వెత్తున ఎగర వేసేందుకు సిద్ధం అవుతున్నాడు దొర. దీన్ని పూర్తిగా అణిచివేసేందుకు ఓ ఆయుధాన్ని రాష్ట్రంలో సిద్ధంచేసింది మేడమ్ సోనియా. అదే గవర్నర్ నరసింహన్.

రాష్ట్రం ఒక క్రమపద్ధతికి రాకపోతే, తప్పనిసరి పరిస్థితే ఏర్పడితే, దేశంలో నూతన రాష్ట్రపతి పగ్గాలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏర్పడే అవకాశాలున్నాయి. రాష్ట్రం ఆను పానాలన్నీ తెలిసిన మాజీ పోలీసు ఆఫీసర్ రాష్ట్రాన్ని మిలటరీ క్రమశిక్షణతో 'హస్తం' నీడలో పాలన చేసే పరిస్థితి ఉంది. వేచి చూడాల్సిందే.




జననం: 15.2.1927

మరణం: 27.4.2012

## ఉత్తరక్రియలు

మా ఇంటి దైవం, మా తల్లి

**శ్రీమతి ముంగమూరు భూదేవమ్మ గారు**

తేది. 27.04.2012న స్వర్గస్తురాలైనారు.

*వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...*

**ఉత్తరక్రియలు:**

8.5.2012 మంగళవారం రాత్రి శిలప్రతిష్ఠ (నిలుపు)

9.5.2012 బుధవారం బ్రాహ్మణ బియ్యాలు, సపిండీకరణం

ఎన్.డి.ఆర్ లేఅవుట్, ఉస్మాన్‌సాహెబ్‌పేట నందుగల

మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

కుమారుడు - కోడలు

ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, MLA - రాజేశ్వరమ్మ

అల్లుడు - కూతురు

తిరుమూరు రామకృష్ణారెడ్డి - రాధబృంద

మనవళ్లు - మనవరాళ్లు

నోటికొండస్వామిరెడ్డి - శ్రీలత

తిరుమూరు కృష్ణకిషోర్ - నిత్య

ముంగమూరు శ్రీహరి - రోహిణి

ముంగమూరు కృష్ణచైతన్య - శ్వేత

# డాక్టరేట్ స్వీకారం

**ఇదీ నా కథ - 48**
**(1924 - 2011)**




1998వ సంవత్సరం మార్చి 29వ తేదీ ఆనాటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ గారి చేతుల మీదుగా స్వర్ణకమలాన్ని అందుకున్నాను. నాతోపాటు దర్శకుడు గుణశేఖర్‌ను కూడా రాష్ట్రపతి ఉచితరీతిని సత్కరించారు. తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డుతో పాటు పెద్ద మొత్తంతో నగదు బహుమతిని కూడా నాకు అందించింది. ఐనా ఖర్చు అంచనాలకు మించి అనేక రెట్లు పెరిగినందువలన నేను ఆర్థికంగా చాలా నష్టపోయాను.

ఒకరోజు నేను గుణశేఖర్‌ని పిలిచి 'రామాయణం' చిత్రానికి అటు జాతీయ అవార్డు, ఇటు నంది అవార్డు లభించినప్పటికీ దానికి సంబంధించిన అప్పులు నన్ను నిలువునా క్రుంగదీస్తున్నాయి. త్వరగా మన కాంబినేషన్‌లో ఒక మంచి సోషల్ పిక్చర్ తీస్తే తప్ప నేనీ అప్పుల బాధ నుండి కోలుకోలేనని చెప్పాను. అది నా బాధ్యత సార్ అన్నాడతను.

వారం రోజుల తర్వాత నా వద్దకు వచ్చి సార్ మన రామాయణం చిరంజీవిగారు చూసి వైజయంతి మూవీస్‌లో తాను నటించబోతున్న చిత్రానికి దర్శకత్వం వహించమని నన్ను కోరారు. ఒక పెద్ద హీరో పిక్చర్ డైరెక్ట్ చేశాక నా విలువ మరికొంత పెరుగుతుంది. తర్వాత మన పిక్చర్ చేస్తే మీకూ ఆదాయం పెరుగుతుందని చెప్పాడు.

ఐతే ఆ చిత్ర నిర్మాణం జరుగుతుండగానే మనకొక మంచి కథ తయారుచెయ్యి అన్నాను. నేనిప్పటికే హీరో మహేష్‌ను దృష్టిలో పెట్టుకొని ఒక కాన్సెప్ట్ మన కోసం ఆలోచించి వుంచాను. వైజయంతీ వారి చిత్రం విడుదల కాగానే కథా చర్చల్లో కూర్చుందామన్నాడు గుణశేఖర్. నేనతని మాటలు నమ్మి మహేష్‌కు, భూమికకు అడ్వాన్స్ ఇచ్చాను. గుణశేఖర్ ముందుగానే ఐదు లక్షలు అడ్వాన్స్ తీసుకున్నాడు. తర్వాత నా కోసం తయారుచేసిన కథను మహేష్ హీరోగా ఎం.ఎస్.రాజుకు చేస్తున్నాడని తెలిసింది. నేను షాక్ తిన్నాను.

వైజయంతీ మూవీస్ వారి 'చూడాలనివుంది' చిత్రం అఖండ విజయం సాధించడంతో చాలా మంది నిర్మాతలు అతని వెంటపడ్డారు. దాంతో అతను నన్ను పూర్తిగా మర్చిపోయాడు.

నేను అనేక మార్లు అతని ఇంటికి వెళ్ళి నన్ను ఎలాగైనా ఆర్థిక బాధల నుండి బైట పడేయమని బ్రతిమాలాను. ఐనా అతను పట్టించుకోలేదు. ఒకరోజు ఎప్పుడూ ఇల్లు వదిలి బైటకు అడుగుపెట్టని నా శ్రీమతిని కూడా వెంటబెట్టుకొని అతనింటికి వెళ్ళాను. అతను గంటసేపటి తర్వాత తన గది నుండి బైటకు వచ్చి మీరు అనవసరంగా నా చుట్టూ తిరిగి లాభం లేదు. ఇప్పుడు నా రెమ్యూనరేషన్ మీరు భరించలేరు అని తలపొగరుగా సమాధానం చెప్పి నా అడ్వాన్స్ తిరిగి పంపించేశాడు. అహంకారం తలకెక్కినప్పుడు ఔచిత్యం మర్చిపోయే దుర్మార్గులలో గుణశేఖర్ మొట్టమొదటివాడు.

> **ఇక నా రామాయణ రాముణ్ణి గురించి చెప్తాను. 'రామాయణం' నిర్మాణంలో వుండగా తాతయ్యా! మీరు నాలుగయిదేళ్ళ ఓపిక పట్టండి. అప్పటికి నేను పూర్తిస్థాయి కథానాయకుడుగా ఎదుగుతాను. మొదటి పిక్చర్ మన బ్యానర్లోనే చెస్తాను. ఈలోగా మంచి టీనేజ్‌డ్ లవ్ సబ్జెక్టు తయారు చేయించండన్నాడు. నేనతని మాట నమ్మాను.**

ఇక నా రామాయణ రాముణ్ణి గురించి చెప్తాను. 'రామాయణం' నిర్మాణంలో వుండగా తాతయ్యా! మీరు నాలుగయిదేళ్ళ ఓపిక పట్టండి. అప్పటికి నేను పూర్తిస్థాయి కథానాయకుడుగా ఎదుగుతాను. మొదటి పిక్చర్ మన బ్యానర్లోనే చేస్తాను. ఈలోగా మంచి టీనేజ్‌డ్ లవ్ సబ్జెక్టు తయారు చేయించండన్నాడు. నేనతని మాట నమ్మాను.

అతను కథానాయకుడుగా ఎదిగాక మొదటి పిక్చర్ రామోజీరావు గారి బ్యానర్లో చేస్తున్నాడని పేపర్లో చదివాను. వెంటనే రామోజీ ఫిలిం సిటీకి వెళ్ళి నాకిచ్చిన మాట మర్చిపోయావా! బాబూ అన్నాను. లేదు తాతయ్యా! ఈ పిక్చర్ మా దాడి రెకమెండేషన్‌తో ఒప్పుకున్నాను. తర్వాత పిక్చర్ మనదే అన్నాడు అతి వినయం ప్రదర్శిస్తూ తారక్.

కాని తర్వాత అతను వరుసగా వివిధ బ్యానర్లలో నటిస్తూనే వున్నాడు. నేను ఆత్మను చంపుకొని అతని చుట్టూ తిరుగసాగాను. ఒకరోజు అతను అయిన ఆలస్యమేలాగూ అయింది. సెంటిమెంట్‌గా మీకు తొమ్మిదో పిక్చర్ చెయ్యాలనుకుంటున్నాను. డైరెక్టర్ ఎవరన్నది తర్వాత చెప్తానన్నాడు. అతను ఎన్నిమార్లు ఆడి తప్పుతున్నా నేను మాత్రం అతన్నే దృష్టిలో వుంచుకొని మంచి కథ రూపొందించాను.

చిన్న హీరోగా నా 'రామాయణం'లో నటించి పెద్ద హీరోగా ఎదిగిన తారక్ ఒక రోజు కథ వినేందుకు శబ్దాలయకు వచ్చాడు. చూడు బాబు! ఇప్పటికీ నా ఆఫీసు ముందు రామాయణ రాముడుగా నీ ఫోటోనే వుంది. నీకు ఇన్నాళ్ళకు నా మీద దయకలిగింది అన్నాను. మీరు జరిగిపోయిన దాన్ని గురించి ఏకరువు పెట్టకుండా ముందు కథ మొదలు పెట్టండి అన్నాడతను.

నేనలాగే మొదలు పెట్టాను. అతను మాటిమాటికీ మొలక మీసం దువ్వుకొంటూ కథ వింటున్నాడు. ఇంతలో కళాబంధు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డిగారు నాతో ఏదో మాట్లాడాలని శబ్దాలయకు వచ్చారు. బాబూ! నువ్వు ఐదు నిమిషాలు పక్క రూమ్‌లో కూర్చో నేను సుబ్బరామిరెడ్డి గారితో మాట్లాడి వీలైనంత త్వరగా పంపించి వేస్తాను. తర్వాత మిగతా కథ కంటిన్యూ చేద్దామన్నాను. ఓ.కె.. ఓ.కె... అంటూ బైటకెళ్ళాడు తారక్.

సుబ్బరామిరెడ్డి గారు వెళ్ళిపోగానే నేను మేనేజరును పిలిచి తారక్‌ను రమ్మను అన్నాను. వాడిప్పుడు మీ మాట వినే స్థితిలో ఉన్నాడా! **అప్తరాల్ సుబ్బరామిరెడ్డి కోసం నన్ను బైట కూర్చోమంటాడా! నా ముందు సుబ్బరామిరెడ్డెంత? చూపిస్తాను నా తడాఖా! అంటూ విసురుగా కారెక్కి వెళ్ళిపోయాడని మేనేజర్ చెప్పాడు. దాంతో అహంకారంలో తారక్ గుణశేఖర్‌కు తీసిపోడని తెలుసుకొని నాలో నేను కుమిలిపోయాను.** (ఇంకా వుంది)


## పితృదేవోభవ



సంఘసేవకులు, ప్రజాసేవకులు

**స్వర్గీయ తిక్కవరపు బాబురెడ్డి గారు**

నిర్యాణం 4 మే 1992

20వ వర్ధంతి (04.05.12) సందర్భంగా

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

**డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి**
రాజ్యసభసభ్యులు, మాజీ కేంద్రమంత్రివర్యులు
కుమారుడు

PDF Compressor Free Version



# సీన్ రివర్స్

## కాంగ్రెస్‌లో వింత పరిస్థితి


**నాడు:** కాంగ్రెస్ జెండాలు మోసాం... పార్టీ కోసం ఇన్నేళ్లుగా కష్టపడ్డాం... సీటివ్వండి... ఒక అవకాశమివ్వండి... పార్టీ కోసం కావాలంటే ఓ కోటి తీసుకోండి...!

**నేడు:** పార్టీ జెండాలు మోసారు... కాంగ్రెస్‌కు మీ జీవితాన్నే అంకితం చేసారు. ఇన్నేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డారు. సీటిస్తాం... ఎన్నికల ఖర్చుకు 5 కోట్లిస్తాం... పోటీ చేయండి.

సిక్కిం బంపర్ లాటరీ గురించి వినే వుంటారు. లక్షల్లో ఒకరికి లక్షరూపాయల లాటరీ తగిలేది. మొన్న మొన్నటి వరకు కాంగ్రెస్‌పార్టీలో టిక్కెట్లు కూడా అంతే! ఒక్క సీటు కోసం ఎంతో మంది పోటీ పడుతుండేవాళ్లు. సీటు కోసం కోటి నుండి పాతికకోట్లు దాకా ఖర్చుపెట్టుకున్న నాయకులు కూడా వున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీట్లమ్ముకుని వందలకోట్లు పోగేసుకున్న చరిత్రగల నాయకులూ వున్నారు. 2004ఎన్నికలలో అయితే పీసీసీ అధ్యక్షుడుగా వున్న నాయకుడు బ్లాక్ మార్కెట్‌లో సీట్లను తెగనమ్మి కోట్లు గడించాడు! కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్ దొర కడం అంటే లాటరీ తగిలినంత గొప్పగా వుండేది గతంలో!

మరి నేడు... సీటిస్తామంటే నాయ కులు చుట్టుపక్కల లేకుండా పరుగులుతీసి దాక్కుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీచేసేవారిని వెదికి వెదికి పట్టాల్సి వస్తుంది. సీటిస్తాం... ఖర్చులకు కోట్లాది రూపాయలిస్తాం అని కాంగ్రెస్ పెద్దలు అరచిగోలపెడుతున్నా పోటీచేయడానికి ముందుకొచ్చేవారు లేకుండాపోయారు. ఇదీ ఈ రాష్ట్ర కాంగ్రెస్ దౌర్భాగ్య పరిస్థితి. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి ఇప్పు డున్నట్లు గత చరిత్రలో ఎప్పుడూ లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక లోక్‌సభ, 18 అసెంబ్లీలకు ఉపఎన్నికలు జరుగుతుంటేనే వాటికి పోటీ చేయడానికి అభ్యర్థులు కరువయ్యారు. నెల్లూరు లోక్‌సభ కోసం విశాఖ రాజకీయాలకు అంకితమైవున్న టిక్కవరపు సుబ్బరామిరెడ్డిని తీసుకురావాల్సి వచ్చింది. ఉదయగిరి అసెంబ్లీకి తెలుగు దేశంపార్టీ నుండి వచ్చిన కంభం విజయ రామిరెడ్డిని పెట్టాల్సి వచ్చింది. ఒంగోలు అసెంబ్లీకి రాజకీయాలకు దూరంగా వుంటున్న శ్రీమతి మాగుంట పార్వ తమ్మను మళ్లీ నిలబెట్టాల్సివచ్చింది. 18 అసెంబ్లీలు, ఒక లోక్‌సభకే కాంగ్రెస్ పరిస్థితి ఇంతగా దివాళాతీస్తే, 2014 ఎన్నికలలో పరిస్థితి ఇంకెంత దారుణంగా వుండబోతుందో? 294 అసెంబ్లీలకు, 42 లోక్‌సభ స్థానాలకు అప్పుడు అభ్యర్థులను నిలబెట్టాలంటే... ఎక్కడనుండి తెచ్చి పెట్టాలి. ఖచ్చితంగా కొన్నిచోట్ల అభ్యర్థులు దొరక్కపోవచ్చు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఈ దుస్థితి రావడానికి కారణం జగన్ ప్రభంజనం. కాంగ్రెస్‌పార్టీ కాదనుకున్న జగనే ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తున్నాడు. వైయస్సార్‌కాంగ్రెస్ ధాటికి కాంగ్రెస్ కోటలు కుప్పకూలుతున్నాయి. స్వయంకృతాపరాధా నికి ఇంతకంటే సాక్ష్యం అక్కర్లేదు.




వింజమూరు వాస్తవ్యులు గణపం ఓబులరెడ్డి - పద్మావతమ్మ గారల మనుమరాలు **పూజిత - సంకేత్** ల వివాహం ఏప్రియల్ 25వ తేదీ హైదరాబాద్‌లో జరిగింది. ఏప్రియల్ 28న వింజమూరులో జరిగిన వీరి వివాహ రిసెప్షన్‌కు పలువురు రాజకీయ, అధికార, అనధికార ప్రముఖులు హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. నవదంపతులకు 'లాయర్' శుభాకాంక్షలు.

## భాగ్యనగరానికి సుబ్బరామిరెడ్డి వరం...

# పార్క్‌హయత్



కొందరు చేసే పనులు, కార్యక్రమాలు వ్యక్తి గతంగా వారికి గుర్తింపుతెస్తాయి. కాని నెల్లూరీయు డైన డా॥ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి చేసే పనులు ఆయనకే కాదు ఆయనవున్న ప్రాంతానికి, రాష్ట్రానికి కూడా గుర్తింపు తెస్తుంటాయి. సాధారణంగా హైద్రా బాద్ నగరమంటే ఒకప్పుడు ముందుగా గుర్తొచ్చేది ఛార్మినార్, గోల్కొండ కోట. ఇవి ప్రాచీన కట్టడాలు. కాని ఆధునిక నిర్మాణాల పరంగా తీసుకుంటే సుబ్బ రామిరెడ్డి నిర్మించిన మహేశ్వరి, పరమేశ్వరి జంట సినిమా థియేటర్లే! భాగ్యనగరంలో ఆ రెండు థియే టర్లకు ప్రత్యేకగుర్తింపు వుండేది. సుబ్బరామిరెడ్డి ఏ పనిచేసినా ప్రత్యేకత వుంటుంది. తన ప్రత్యేకతను







ఆయన మరోసారి నిరూపించుకున్నారు. భాగ్య నగరానికి మరిన్ని మెరుగులద్దుతూ ఆయన సార ధ్యంలో బంజారాహిల్స్ రోడ్‌నెం. 2లో పార్క్ హయత్ ఐదునక్షత్రాల హోటల్ ఒక మయసభలా రూపు దిద్దుకుంది. ఈ హోటల్‌ను ఏప్రిల్ 29వ తేదీన లాంఛనంగా ప్రారంభించారు. సుబ్బరామిరెడ్డి తలచు కుంటే కొండమీద కోతినే కాదు, చుక్కల మధ్య చంద్రు


డిని కూడా కిందకు దించగలడు. కాబట్టే ఆయన హోటల్ ప్రారంభిస్తున్నాడంటే ఆయన పిలుపును గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డితో పాటు ఏడుగురు కేంద్రమంత్రులు వచ్చారు. ఒక హోటల్ ప్రారంభోత్సవానికి ఇంతమంది కేంద్ర మంత్రులు రావడమనేది దేశంలోనే తొలిసారి! కేంద్ర మంత్రులు గులాం నబీ ఆజాద్, సుశీల్‌కుమార్ షిండే, విలాస్‌రావ్ దేశ్‌ముఖ్, జైపాల్‌రెడ్డి, పల్లంరాజు, సుభోధ్‌కాంత్ సహాయ్, కమలనాథ్, ఎంపీ జయప్రద, సినీరంగం నుండి అక్కినేని నాగేశ్వరరావు, యాశ్ చోప్రా, రామానాయుడు, హేమమాలిని, అనిల్‌కపూర్, సోనమ్‌కపూర్, శ్రీదేవి, జయసుధ, పారిశ్రామికరంగం



నుండి జి.వి.కె. ఇండస్ట్రీస్ అధినేత జి.వి.కృష్ణారెడ్డి, అపోలో హాస్పిటల్స్ అధినేత ప్రతాప్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి, పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై పార్క్‌హయాత్ సౌందర్యాన్ని తిలకించారు. కేంద్రమం త్రులు తమ ప్రసంగాలలో సుబ్బరామిరెడ్డి వ్యక్తిత్వాన్ని, ఆయన చూపిస్తున్న ప్రతిభను కొనియాడారు.







Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-52[illegible]. Ph:2323495 Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY.**